# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 256 | గురువారం 11 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




# ఎన్డీయే కూటమికి రైతే రాజు



**అనంతపురం,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 10 పలె వెలగు**

నమ్మితే నాశనమేనని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక సందేశం ఇచ్చారు. అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్... సూపర్ హిట్' సభలో పాల్గొన్న ఆయన.. గత ఐదేళ్లలో జరిగిన అరాచకాలు, దౌర్జన్యాలను గుర్తు చేసి మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ పార్టీ ఉనికి కోల్పోందని, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆఫీసులు మూసుకుపోయి... సోషల్ మీడియా కార్యాలయాలు తెరుచుకున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, ఇప్పుడేమో ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామంటున్నారని సీఎం ధ్వజమెత్తారు రాజకీయాల్లో జగన్ ఓనమాలు కూడా తెలియవని, అలాంటి వ్యక్తి ప్రతిపక్ష హెూదా అడుగుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఏ హెూదా అయినా ప్రజలు

**అనంత అభివృద్ధికి నాదీ హామీ**

**బ్లూ ప్రింట్ తయారు చేశా**

**డిఫెన్స్, సోలార్, డ్రోన, గ్రీన ఎనర్జీ హబ్‌గా మారుస్తా**

**ఇరిగేషన ప్రాజెక్టులపై శ్రద్ధ పెడతా**

**సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు**

వివరాలు 2లో



# మంత్రులూ.. యూరియా ఇప్పించరూ..

అత్యధికంగా వరి దిగుబడి సాధిస్తున్న కరీం నగర్ జిల్లాలో నెలరోజులుగా యూరియా కోసం ఆందోళనలు కొనసాగు తున్నాయి. తెల్లవారు జాము నుంచే విక్రయ కేంద్రాల వద్ద బారులు తీరుతున్న రైతన్నల గోడు పట్టించుకున్నవారే లేకుండా పోతున్నారు. పొలంలో ఒకరు యూరియా కోసం మరొకరు లైన్‌లో ఉంటున్నారు. రైతు దంపతులు సద్దికట్టుకొని వెళ్ళి లైన్లలో నిలబడుతున్నా బస్తా యూరియా దొరకడం లేదు. ఎప్పుడు వస్తుందో చెప్పేవారు లేరు. రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడి శరీరంలో శక్తి సన్నగిల్లి చెప్పులను లైన్లలో ఉంచి పడిగాపులు కాస్తున్నా ఫలితం లేకుండా పోతున్నది. కడుపుమండి ఆగ్రహంతో రైతన్నలు వారి కుటుంబసభ్యులు ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద, యూరియా అమ్ముతున్న సెంటర్ల వద్ద ఆందోళనలకు దిగుతున్నారు.

వివరాలు 2లో

- జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు
- మంత్రులు పట్టించుకోవడం లేదని రైతుల ఆగ్రహం
- జిల్లా డిమాండ్ 43,254 మెట్రిక్ టన్నులు
- ఇప్పటి వరకు వచ్చింది 28,921 మెట్రిక్ టన్నులే

# త్రికరణ శుద్ధితో పని చేస్తున్నాం

**రాష్ట్రం బాగు పడాలన్నదే కూటమి ఆకాంక్ష**

**పెట్టుబడుల రాకతో సీమ యువతకు ఉపాధి**

**పారిశ్రామికీకరణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక**

**2047 నాటికి దేశంలో ఏపీని నంబర్ వన్ చేస్తాం**

**'సూపర్ సిక్స్' సభలో డిప్యూటీ సీఎం పవన్**



2లో

"రాష్ట్రం బాగుండాలి. ఇంకా ఇంకా బాగుపడాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలి. ఈ ఆకాంక్షతోనే కూటమి ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పని చేస్తోంది." అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్ హిట్' సభకు సీఎం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. సభకు విచ్చేసిన జన వాహినిని ఉద్దేశించి పవన్ ప్రసంగించారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సుని ద ృష్టిలో

వివరాలు 2లో

# ప్రతి ఒక్కరికీ వార్నింగ్ ఇస్తున్నా



**మెడికల్ కాలేజీల టెండర్లలో పాల్గొనవద్దు**

**మేమొస్తే వాటిని రద్దు చేస్తాం.. జగన్ విధ్వంసకర హెచ్చరికలు**

**చంద్రబాబు, పవన్, అచ్చెన్న బావిలో దూకి చావాలని దూషణలు**



# ఏపీ సూపర్ హిట్

- తమ్ముళ్ల స్పీడు.. జనసైనికుల జోరు..
- కమలదళం హెూరు..
- అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దూసుకుపోతోంది
- జాతీయ సగటును మించి రెండంకెల వృద్ధి రేటు
- ఫేక్ రాజకీయాలకు కాలం చెల్లు
- రప్పా రప్పా అంటే బెండు తీస్తాం
- ఇక్కడున్నది సీబీఎన్.. పవన్
- సీఎం అంటే కామన్ మ్యాన్
- ప్రతిపక్ష హెూదా ఇవ్వాల్సింది ప్రజలు
- నాకు సీఎం పదవి వారే ఇచ్చారు
- వైసీపీ నేతలది ధృతరాష్ట్ర కౌగిలి
- సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు
- 'అనంత' సభలో చంద్రబాబు ఫైర్

# ఎన్డీయే కూటమికి రైతే రాజు







ఇవ్వాల్సిందేనన్నారు. అసెంబ్లీకి రాని జగన్ రాజకీయాలకు అనర్హుడన్నారు. అసెంబ్లీకి రాకుండా రప్పా.. రప్పా అంటూ రంకెలెస్తున్నారని చెప్పారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే పది నిమిషాల్లోనే పోలీసులు వచ్చి తమ పని పడతారని వార్నింగ్ ఇచ్చారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ బెండు తీశామని ఎద్దేవా చేశారు. హింసా రాజకీయాలకు పాల్పడిన తగిన శిక్ష తప్పదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం సంక్షేమం అందిస్తున్నామని, రాజకీయాల కోసం కాదని చెప్పారు. నేపాల్‌లో ఉన్న తెలుగువాళ్లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమికి రైతే రాజు అని చెప్పారు. రైతులకు అండగా నిలబడేందుకే అన్నదాత సుఖీభవ అందిస్తున్నామన్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా చూస్తామని, ఆ బాధ్యత తనదని తెలిపారు. తాను అడగగానే 7 రేక్‌ల యూరియా పంపుతామని కేంద్రం తెలిపిందని చంద్రబాబు పేర్కొన్నారు.జెట్ స్పీడ్ లో ఫ్రీ బస్సు స్కీమ్ దూసుకెళ్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకూ 5 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారన్నారు. తల్లికి వందనంలో పరిమితులు పెట్టలేదని, ఎంత పిల్లలున్నా రూ. 15 వేలు అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ నాయకులు సెటైర్లు వేస్తున్నారని మండిపడ్డారు. దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. ఈ పథకంపై ఇప్పటికే రూ. 1700 కోట్లు ఖర్చు పెట్టాం. నైపుణ్య శిక్షణ ద్వారా లక్ష మంది యువతీయువకులను ఉద్యోగాలు కల్పించాం. ఏడాదిలో రాష్ట్రానికి రూ. 10 వేల కోట్ల విలువైన పెట్టుబడులు తీసుకొచ్చాం.”

అని చంద్రబాబు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లిమాట్లాడుతూ సూపర్ సిక్స్ –సూపర్ హిట్ విజయోత్సవ సభను ఉద్దేశించి ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అని పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును ద ృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్నారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర?యం తీసుకుందన్నారు.4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించమని తెలిపారు.1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నాని పవన్ తెలిపారు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ సందరరేగా తెలిపారు.

యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయి







# మంత్రులూ. యూరియా ఇప్పించరూ..

**ముగ్గురు మంత్రులున్నా..** మంత్రులెవరూ తమ గోడు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. వీరు రాష్ట్ర మంత్రివర్గంలో క్రియాశీల పాత్ర వహిస్తున్నారన్న పేరున్నా జిల్లా ప్రజలు మాత్రం వారిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, క్రిబ్‌కో సంస్థకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉండే మంత్రి పొన్నం జిల్లాలో జరుగుతున్న రైతు ఆందోళనల విషయంలో స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. యూరియా విషయంలో వ్యవసాయ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన మేరకు తెప్పించేందుకు చర్యలు తీసుకోక పోవడంపై రైతులు ఆగ్రహం, నిరసనలను వ్యక్తం చేస్తున్నారు. క్రిబ్‌కో డైరెక్టర్‌గా ఉన్న ఆయన చెబితే ఆ సంస్థ నుంచి యూరియా రాకుండా పోతుందా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు.– మరో మంత్రి శ్రీధర్‌బాబు రైతుల సమస్యల విషయంలో స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటీ శాఖ మంత్రిగా ఆయన నిత్యం వివిధ కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో యూరియా దొరకక రైతులు పడుతున్న ఇబ్బందులు, చేస్తున్న ఆందోళనలు ఆయన ద ృష్టికి రావడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. – మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కొత్తగా బాధ్యతలు చేపట్టినా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తిగా అన్ని సమస్యలు తెలిసినా తమను పట్టించుకోవడం లేదని రైతులు అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన కూడా తమ సమస్యకు ఏ మార్గం చూపడం లేదని విమర్శిస్తున్నారు. యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతూ ధర్నాలకు, ఆందోళనలకు దిగుతున్నా మంత్రుల ద ృష్టికి పోవడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.

**ఇన్‌చార్జి మంత్రి స్పందించరా..?** ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును నియమించారు. ఆయన జిల్లాకు వచ్చి మొదటి సమీక్షా సమావేశంలో వ్యవసాయం, ఉద్యానవన, విద్యాశాఖలపైనే ప్రత్యేకంగా చర్చించారు. స్వయంగా రైతు అయిన తుమ్మల నాగేశ్వర్‌రావుకు వ్యవసాయంపై రైతుల సమస్యలపై సంపూర? అవగాహన ఉంది. ఆయన ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నా రైతులు యూరియా సమస్య ఎదుర్కోవడం బాధాకరమని ప్రతిపక్షాలు అంటున్నాయి. జిల్లా మంత్రులు ఆయన ద ృష్టికి ఈ సమస్యను తీసుకవెళ్లక పోవడం కూడా కొంత కారణం కావచ్చనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**జిల్లాలో 2,76,500 ఎకరాల్లో వరి సాగు** జిల్లాలో వానా కాలంలో 3,43,240 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతాయని, అందులో ప్రధానంగా వరి అత్యధికంగా 2,76,500 ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. 48 వేల ఎకరాల్లో పత్తి, నాలుగు వేల ఎకరాల్లో మొక్కజొన్న, 1200 ఎకరాల్లో కందులు, పెసర, మరో వెయ్యి ఎకరాల్లో మిర్చి పంటలు సాగవుతాయని, మిగతా విస్తీర?ంలో కూరగాయలు తదితర పంటలు సాగవుతాయని అంచనా వేశారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు చివరి వరకు 43,254 మెట్రిక్ టన్నుల యూరియా ఆయా పంటల సాగుకు అవసరమవుతుందని వ్యవసాయశాఖ భావించి ఆ మేరకు కోటా విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 6,500 మెట్రిక్ టన్నులు, జూలై నుంచి సెప్టెంబరు వరకు 37,750 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఆయా నెలల వారిగా కోటా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.ఇప్పటి వరకు 28,921 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే జిల్లాకు వచ్చింది. దీనితో యూరియా కొరత తీవ్రంగా ఏర్పడింది.

**నిల్వ చేసుకుంటున్నారా..?** వరి నాటు వేసే వరకు ఎకరానికి రెండు బస్తాలు (90కిలోలు), ఆ తర్వాత పొట్ట దశలో మరో రెండు బస్తాలు (90 కిలోలు) యూరియా వాడతారు. 2,76,500 ఎకరాల వరి సాగుకు నాటు వేసే వరకు ఈ లెక్కన 24,885 మెట్రిక్ టన్నుల యూరియా, పొట్ట దశలో మరో 24,885 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుంది. మొత్తంగా 50వేల మెట్రిక్ టన్నుల యూరియా వరిసాగుకే అవసరమవుతుంది. మిగతా పంటల సాగుకు వినియోగించే యూరియా దీనికి అదనంగా అవసరముంటుంది. మార్కెట్‌లో ప్రస్తుతం యూరియా అందుబాటులో లేక పోవడంతో వరి పొట్ట దశకు వచ్చేసరికి ఇదే పరిస్థితి ఉంటే ఎలా అని ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు ఇప్పుడే అవసరమైన యూరియా మొత్తం కొనుక్కుని నిలువ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది కూడా యూరియా ఆందోళనకు కొంత కారణమవుతున్నది.

**ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్ కొరతకు ఓ కారణం** పెద్దపల్లి జిల్లాలో రామగుండం యూరియా ఉత్పత్తి కేంద్రం ఉన్నప్పటికీ ఈ సీజన్‌లో అది రెండుసార్లు మరమ్మతుకు వచ్చి షట్‌డౌన్ అయింది. 20 రోజులుగా ఉత్పత్తి నిలిచి పోయింది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే యూరియాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కేటాయించినా ప్రధానంగా ట్రాన్స్‌పోర్టు చార్జీలు తక్కువగా ఉండే వీలుండడంతో ఎక్కువ కోటాను ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేటాయిస్తారు. ఇప్పుడు ఉత్పత్తి నిలిచిపోవడంతో ఇక్కడికి ఇతర కంపెనీల నుంచి యూరియా రావలసిన పరిస్థితి ఉన్నది. ఆయా ఫ్యాక్టరీలకు, కంపెనీలకు వారికి కేటాయించిన ప్రాంతాల కోటా కూడా ఉండడం, ఇక్కడి ప్రజాప్రతినిధుల నుంచి అవసరమైన ఒత్తిడి లేకపోవడంతో ప్రత్యేకంగా ఇక్కడికి యూరియా రావడం లేదని అనుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి చెందిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ కేంద్రమంత్రిగా ఉన్నా ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముగ్గురు మంత్రులు ఉన్నా యూరియా సమస్య తీరక పోవడంపై రైతుల్లో తీవ్ర అసంత ృప్తి, ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# ఏపీ సూపర్ హిట్

అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జన సైనికుల జోరు.. కమలదళ ఉత్సాహం కలగలసి రాష్ట్రం అన్ని కోణాల్లో దూసుకుపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విధ్వంసకారులకు చెక్ పెడుతూ రాష్ట్రం రెండంకెల వ ృద్ధి రేటు సాధించిందని తెలిపారు. అనంతపురంలో బుధవారం జరిగిన ‘సూపర్ సిక్స్.. సూపర్ హిట్’ భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అరాచకాలను ప్రస్తావిస్తూ.. ఫేక్ రాజకీయాలకు కాలం చెల్లిందని, రప్పా రప్పా బ్యాచ్‌కు పులివెందులలోనే ప్రజలు బుద్ధి చెప్పారని ఇకపై వారి ఆటలు సాగవని స్పష్టం చేశారు. ‘రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది అందుకే రెండంకెల వ ృద్ధి. సంపద స ృష్టిస్తానని చెప్పాను. పెంచిన సంపదను పేదలకు పంచుతానన్నాను. 2025–26లో రాష్ట్రం 10.5 శాతం జీఎస్డీపీ వ ృద్ధి రేటు నమోదు చేసింది. ఇది జాతీయ స్థాయి కంటే ఎక్కువ. ఇదీ కూటమి ప్రభుత్వ సత్తా’ అని ప్రకటించారు. ‘రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల పాలనపై నిర్వహిస్తున్న తొలి సభ ఇది. నేటి సభకు కారణమైన స్త్రీశక్తికి, యువకిశోరాలకు, ప్రతి తల్లికి, అన్నదాతకు వందనం.. కార్యకర్తల కష్టానికి.. త్యాగానికి వందనం’ అని పేర్కొన్నారు. సంక్షేమం అంటే.. ఓట్ల రాజకీయం కాదని, తాత్కాలిక అవసరాలు తీర్చడం కాదని.. సంక్షేమం అంటే పేదల జీవితాలను మార్చడమేనని చెప్పారు. పథకాలు పేదల జీవనప్రమాణాలు పెంచేవని, అందుకే అన్ని వర్గాలతో మాట్లాడి 2024లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని తెలిపారు. ఈ ఎన్నికలు చరిత్రను తిరగరాశాయని, కనివినీ ఎరుగని రీతిలో కూటమికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని, వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**అగాధంలోకి నెట్టారు..** గత పాలకులు ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టేశారు. పెట్టుబడుల్ని తరిమేసి పరిశ్రమలు రాకుండా చేశారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిలిపివేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్‌కు రాష్ట్రాన్ని కేంద్రంగా మార్చేశారు. మా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. నిర్వీర్యమైన వ్యవస్థలను సరిదిద్ది.. మాట ఇచ్చినట్లుగా అన్ని పథకాలూ అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మార్చే సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి.. సూపర్ హిట్ చేసి మాట నిలబెట్టుకున్నాం. నాడు మేం సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారు. పింఛన్లు పెంపు అంటే అసాధ్యమన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. మెగా డీఎస్సీ అవ్వదన్నారు.. దీపం వెలగదన్నారు.. ఫ్రీబస్సు కదలదన్నారు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం.

**అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం** రాష్ట్రం కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. ప్రజలకు న్యాయం చేయాలి. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలనేదే మా ఆలోచన. ఇది తప్ప మాకు వేరే ధ్యాస లేదు. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం. రాష్ట్రానికి మంచి చేయాలనే మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది. మాకు మద్దతుగా నిలిచిన ప్రధాని మోదీకి అనంతపురం నుంచి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ సందర్భంగా మూడు పార్టీల కార్యకర్తలకు, నాయకులకు ఓ మాట స్పష్టం చేస్తున్నా.. మనం పాలకులం కాదు.. సేవకులం. పెత్తందారులం కాదు ప్రజల భవిష్యత్ కోసం పనిచేసే వారసులం. అహంకారం, అవినీతి, అలసత్వం, అసంత ృప్తి అనేది దరికి రానివ్వద్దు. ఏ పొరపాటూ చేయవద్దు. అదే సమయంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు న్యాయం చేసే బాధ్యత మనందరిపై ఉంది. ఐకమత్యంతో ఉండాలి. కలిసి ఉంటేనే మనకు బలం. 47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. నాలుగో సారి సీఎంగా ఉన్నా. నా ద ృష్టిలో సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు కామన్ మ్యాన్. నేనే క్యామన్ మ్యాన్ అంటే మన ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌లానే ఉండాలి. ఆరాటోలకు దూరంగా ఉండండి, ఇష్టానుసారం వ్యవహరించొద్దు. నేను, పవన్, మాధవ్ (బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు) ఓ కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో రామరాజ్యంలాంటి పాలన ఇచ్చే బాధ్యత నాది, పవన్, మాధవ్‌ది. ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా.. అధికారి తప్పు చేసినా.. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. అందుకే అందరితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నా, పవన్, మాధవ్ కూడా వారి వారి పార్టీల వారితో మాట్లాడుతున్నారు. మేం ప్రజల కోసం పనిచేస్తున్నాం.. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలూ సహకరించాలి. కలిసి పోటీ చేశాం.. కలిసి గెలిచాం.. కలిసి పనిచేస్తున్నాం. ప్రజల దీవెనలతో ఈ హిట్ కాంబినేషన్ కొనసాగుతుంది.

**మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు..** రాష్ట్రంలో ఓ నాయకుడు ఉన్నాడు. మెడికల్ కాలేజీలంటే తెలియదు.. ఏదో పొడిచేశానని చెబుతున్నాడు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సంఖ్యను పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. ఆస్తి మనది.. వేరేవారు నిర్వహిస్తారు. 2026–27కి నాలుగు, 2027–28కి ఏడు మెడికల్ కాలేజీలు వస్తాయి. వీటిలో 50శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద వస్తాయి. వైసీపీ హయాంలో 42 శాతమే వచ్చేవి. వైసీపీ వారు శాసనసభకు రాకుండా రప్పా రప్పా అని రంకెలు వేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకోం. ఇక్కడ ఉండేది సీబీఎన్, పవన్ కల్యాణ్. ఆడబిడ్డలను అవమానిస్తే ఖబడ్దార్. పోస్టు పెట్టిన 5 నిమిషాల్లో మీ చొక్కా పట్టుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉంటారు.

**ప్రతి ఒక్కరికీ ఆరోగ్యబీమా** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దసరా కానుకగా పన్నులు తగ్గిస్తున్నారు. ఆ స్ఫూర్తితో చిన్నా పెద్దా.. ధనిక పేద వ్యత్యాసం లేకుండా యూనివర్సల్ హెల్త్ స్కీం తీసుకొస్తున్నాం. అందరికీ రూ.2.50 లక్షలు ఆరోగ్య బీమా కల్పించిన ఏకైక ప్రభుత్వం దేశంలో కూటమి ప్రభుత్వం మాత్రమే. పేదవారికి రూ.25 లక్షలు ఆరోగ్యశ్రీ కింద ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతోపాటు సంజీవని ప్రాజెక్టు తీసుకొస్తున్నాం.

# త్రికరణ శుద్ధితో పని చేస్తున్నాం

పెట్టుకుని సీఎం చంద్రబాబు నాయకత్వంలో హామీలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు త్వరలో ప్రతి కుటుంబానికీ రూ.25లక్షల ఆరోగ్య బీమా అమలు చేయనున్నట్టు తెలిపారు. “రాళ్లసీమను రతనాల సీమగా మార్చే ప్రణాళికలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేస్తున్నాం. గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్య సాధనలో భాగంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించాం. ‘పల్లె పండుగ’ ద్వారా గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 2,007 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం. రైతులకు అండగా లక్షా 55 వేల నీటి కుంటలు నిర్మించాం. వీటి ద్వారా ఒక టీఎంసీ నీటిని నిల్వచేయ గలిగాం. ప్రధాని మోదీ సహకారంతో ‘పీఎం జన్‌మన్’ పథకం అమలు చేస్తున్నాం. ఉపాధి హామీ పథకం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ.1,005 కోట్లతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానం చేస్తూ 1,069 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మిస్తున్నాం. తద్వారా గిరిజన ప్రాంతాల్లో నివసించే గరిఃణులకు డోలీ మోతల నుంచి విముక్తి కల్పించనున్నాం. రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో అటవీ ఏనుగుల బెడద నుంచి రక్షణ కల్పించేందుకు కరా?టక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చాం.”అని పవన్ చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అత్యంత కీలకమని, ఈ విషయంలో తరతమ బేధాలు లేకుండా ముందుకు వెళ్తామని శాసన సభ సాక్షిగా సీఎం అన్నారని గుర్తు చేశారు. తాను అదే మాట చెప్పానని, దానికి కట్టుబడి ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 2047 నాటికి ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# ప్రతి ఒక్కరికీ వార్నింగ్ ఇస్తున్నా

అధికారంలో ఉండగా పెట్టుబడిదారులను బెదరగొట్టి, రివర్స్ టెండరింగ్‌లతో రాష్ట్రాన్ని తిరోగమనం పట్టించిన వైఎస్ జగన్... ఇప్పుడూ అవే ‘రివర్స్’ బెదిరింపులకు దిగుతున్నారు. పది మెడికల్ కాలేజీలను జగన్ పునాదులకే పరిమితం చేసి, అదే గొప్పగా డప్పుకొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. వాటిని పీపీపీ విధానంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న కూటమి ప్రభుత్వ నిర?యంపై ఆయన అక్కసు వెళ్లగక్కారు. ఈ విధానంపై న్యాయ పోరాటం చేస్తామని, ప్రజా పోరాటం చేస్తామనీ హెచ్చరించవచ్చు. కానీ... “ఒకటే ఒకటి చెప్తావున్నా. ఎవరైనా టెండర్లలో పార్టిసిపేట్ చేయండి. ఎవడైనా రాండి. కానీ, ప్రతి ఒక్కరికీ వార్నింగ్ ఇస్తున్నా. రేప్పొద్దున్న మేమొచ్చిన తర్వాత రద్దు చేస్తాం. మళ్లీ వెనక్కి తీసుకుంటాం. ఇది మాత్రం కచ్చితంగా అందరూ గుర్తు పెట్టుకోవాలని చెప్తావున్నా” అంటూ పెట్టుబడిదారులను హెచ్చరించారు. మూడేళ్లలోపే ఆ మెడికల్ కాలేజీలను పూర్తిచేసి... విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇప్పుడు జగన్ ఈ ‘రివర్స్’ హెచ్చరికలు చేయడం రాష్ట్రానికి ద్రోహం తలపెట్టడమేనని, ఇది ఆయన విధ్వంసకర మనస్తత్వానికి అద్దం పడుతోందని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. బుధవారం అనంతపురంలో కూటమి నేతలు ‘సూపర్ సిక్స్.. సూపర్ హిట్’ సభను నిర్వహించగా... అదే సమయంలో వైఎస్ జగన్ తాడేపల్లిలో తాను ఎంచుకున్న మీడియాతో రెండు గంటలకుపైగా మాట్లాడారు. తనకు అలవాటైన శైలిలో వక్రీకరణలు, అర్ధసత్యాలతో ప్రభుత్వంపై బురదజల్లారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఏదైనా బావి చూసుకుని దూకి చావాలి” అని దూషణలకు దిగారు. “చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సిగ్గుండాలి. ‘సూపర్ సిక్స్’ అట్టర్‌ఫ్లాప్ అయ్యాయి. అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు విజయోత్సవం చేస్తున్నట్లుగా అనంతపురంలో సభ పెట్టారు. చంద్రబాబు.. కళ్లార్పకుండా అబద్ధాలు ఆడగల సమర్థుడు. ఇలాంటి మోసాలు చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలు ఏదైనా బావి చూసుకుని అందులో దూకి చావాలి.” అని వ్యాఖ్యానించారు. “సీఎం నియోజకవర్గం కుప్పంలోను, మంత్రి అచ్చెన్నాయుడు సొంత జిల్లా శ్రీకాకుళంలోనూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారిద్దరూ ఎక్కడైనా బావి చూసుకుని దూకాల”ని మళ్లీ అదే మాట అన్నారు.

**విజన్ అంటే నాదే!** విజన్ అంటే తనదేనని జగన్ అన్నారు. మీడియాకు మ్యాప్ చూపిస్తూ... 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చామన్నారు. వాటిలో ఐదు మాత్రమే నడుస్తున్నాయని... తక్కినవి పునాదులకే పరిమితమయ్యాయనే విషయాన్ని మాత్రం దాచిపెట్టారు. “అలాంటి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న చంద్రబాబు మనిషా?. రాక్షసుడా?.” అని జగన్ ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల భద్రతకు పారా మిలిటరీ బలగాలను వినియోగించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లోనూ వైసీపీని అధికారంలోకి రానివ్వబోమన్నపవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ... “2029లో ఏం జరుగుతుందో పవన్ చూసేదేముంది?. పైన దేవుడు, కింద ప్రజల ఆశీర్వాదం ఉండాలి.” అని అన్నారు.

**అసెంబ్లీకి రాను..** వైసీపీకి ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నేతగా తననే గుర్తించాలని జగన్ డిమాండ్ చేశారు. “అసలు ప్రతిపక్షమే లేదంటున్నారు. కాబట్టి, అసెంబ్లీ జరిగే సమయంలో..నేను మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజాసమస్యలను బయటే లేవనెత్తుతా” అని అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోనని స్పష్టం చేశారు. “ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ క్రాస్ ఓటు చేసిందని అంటున్నారు.. దానికి రుజువు ఉందా?. ఇలాంటి ప్రశ్నలు ఎందుకబ్బా.. అడిగేది?.” అని మీడియా ప్రతినిధిపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాకేం తెలీదు.. సిబ్బందే అంతా చేశారు

## ఏసీబీ కస్టడీలో సంజయ్ బుకాయింపు

### ఆధారాలు చూపితే మౌనం.. నేడు మరింత లోతుగా విచారణ



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ఆ వర్గాలకు అవగాహన కలిగించేందుకు ప్రభుత్వం ఇచ్చిన నిధులను స్వాహా చేసిన కేసులో సీఐడీ మాజీ ఏడీజీ సంజయ్ ఏసీబీ విచారణలో పాతపాటే పాడినట్లు తెలిసింది. అగ్నిమాపక శాఖలో ఎన్‌వోసీలు ఆన్‌లైన్‌లో జారీకి మొబైల్ యాప్ అభివ ృద్ధి, నిర్వహణ, ట్యాబ్‌ల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడినట్లు తేలిన వ్యవహారంలోనూ ఆయన నోరు విప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారుల్లో ఆయన ఒకరు. దళితులకు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించే పేరుతో అవగాహన సదస్సులు నిర్వహించకుండానే రూ.1.19 కోట్లు క్రిత్వాప్ టెక్నాలజీస్ అనే సంస్థకు చెల్లించేశారు. మరోవైపు అగ్నిమాపక శాఖలో ‘అగ్ని–ఎన్‌వోసీ’ వెబ్‌సైట్ రూపకల్పన, యాప్ అభివ ృద్ధి పేరుతో సౌత్రిక టెక్నాలజీస్‌కు రూ.2.29కోట్ల ప్రాజెక్టులు కట్టబెట్టి, పనులు జరగకుండానే రూ.59.93 లక్షలు చెల్లించేశారు. ఈ రెండు అవినీతి భాగోతాలపై కేసు నమోదు చేసి కోర్టు అనుమతితో సంజయ్‌ని కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఇటీవల మూడు రోజులు విచారించినా అంతా సిబ్బందే చేశారని సంజయ్ చెప్పా రు. నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చెల్లించాలంటూ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు వారిచ్చిన వాంగ్మూలాలు ముందుంచడంతో నీళ్లు నమిలినట్లు తెలిసింది. విచారణకు సహకరించకపోవడంతో బుధవారం మరోమారు కస్టడీకి తీసుకుని ప్రశ్నించినా పాత పాటే పాడుతున్నారు. ఆధారాలు చూపించి ప్రశ్నించగా మౌనం వహించినట్లు తెలిసింది. గురువారం మరోసారి ప్రశ్నించే వీలుంది.

# పార్లపల్లి మరియు రాళ్ళదొడ్డి గ్రామంలో పొలంపిలుస్తోంది



## మండల వ్యవసాయ అధికారి శివశంకర్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10** ఎమ్మిగనూరు మండలంలో పార్లపల్లి మరియు రాళ్లదొడ్డి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు సలహాలు సూచన అందజేయడంతో పాటు ఉల్లి పంట వేసిన రైతులు దాదాపుగా 100 నుంచి 110 రోజులకు మాత్రమే కోతకు వస్తుంది. అలా కాకుండా ముందస్తుగా కోత కోయకూడదు ఉల్లిగడ్డ సైజు లో మరియు నాణ్యత ఉండి రైతులు ఆరబెట్టుకొని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుకు తీసుకెళ్తే ప్రభుత్వ మద్దతు ధర వస్తుంది మరియు పంట నమోదు విధిగా చేయించుకోవాలి. అధిక యూరియా వాడకం వల్ల అనేక పర్యావరణ మరియు ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి నేల సారం తగ్గిపోవడం: రసాయన ఎరువుల అధిక వాడకం నేలలోని సూక్ష్మజీవులను, సేంద్రీయ పదార్థాన్ని నాశనం చేస్తుంది. భూగర్భ జలాల కాలుష్యం: యూరియాలోని నైట్రేట్లు నీటిలో కరిగి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి, ముఖ్యంగా పిల్లలలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

**యూరియా పై ముఖ్య సూచనలు** యూరియాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి , నేల సారాన్ని కాపాడటానికి అనేక ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి: 1. నానో యూరియా: %×ఖీఖీజూ% అభివ ృద్ధి చేసిన ఈ ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా 500%ఎశ్రీ% బాటిల్‌తో ఒక 45 కిలోల యూరియా బస్తాకు ప్రత్యామ్నాయం. దీన్ని పిచికారీ రూపంలో పంట ఆకులపై చల్లితే, మొక్కలు నేరుగా పోషకాలను గ్రహిస్తాయి, దీనివల్ల వ ృథా తగ్గుతుంది మరియు పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుంది. 2. జీవ ఎరువులు (%వాతీస్త్రుఅఱష ఖీవతీఅశ్రీఱఓవతీం%): పశువుల ఎరువులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ వంటివి భూమిలో సూక్ష్మజీవుల క్రియాశీలతను పెంచి, సహజంగా నైట్రోజన్‌ను అందిస్తాయి.

3. బయోఫెర్టిలైజర్లు: అజోటోబాక్టర్, రైజోబియం, అజోస్పిరిల్లం వంటి సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని నేలలో స్థిరపరుస్తాయి, తద్వారా రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది. 4. పంటల మార్పిడి (%జతీశీజూ =శ్రీఱశీఅ%): పప్పు పంటలను (కంది, పెసర, మినుములు) ఇతర పంటలతో మార్చి వేయడం వల్ల వాటి వేళ్ళలో ఉండే రైజోబియం బ్యాక్టీరియా నేలలో నత్రజనిని పెంచుతుంది.

5. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియెంట్ మేనేజ్‌మెంట్ (రసాయన, జీవ , బయోఫెర్టిలైజర్లను సమతుల్యంగా వాడటం ద్వారా దీర్ఘకాలికంగా భూమి సారం నిలుస్తుంది. రైతులు యూరియా వాడకాన్ని తగ్గిస్తే తక్కువ ఖర్చుతోనే మెరుగైన ఫలితాలు



పొందవచ్చు ఎరువు ఖర్చు తగ్గింపు: యూరియా బస్తాల సంఖ్య తగ్గుతుంది. ప్రస్తుతం వాడే యూరియాలో చాలా భాగం గాలిలోకి లేదా నీటిలోకి పోతుంది.ఇది వ ృథా ఖర్చు. సమతుల్య ఎరువుల వాడకం: నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలను వాడితే తక్కువ మొత్తంలోనే పంటకు అవసరమైన పోషకాలు లభిస్తాయి.భూమి సారం కాపాడడం: ప్రత్యామ్నాయాల వల్ల నేల సారం నిలిచి, భవిష్యత్తులో యూరియా కొనాల్సిన అవసరం తగ్గుతుంది.పురుగుమందుల ఖర్చు తగ్గింపు: అధిక యూరియా వాడకం వల్ల పంటలు బలహీనపడి, పురుగులకు ఎక్కువగా గురవుతాయి. సమతుల్య పోషణతో పంటలు ఆరోగ్యంగా ఉంటాయి, తద్వారా పురుగుమందుల ఖర్చు తగ్గుతుంది.పంట దిగుబడి పెరుగుదల: సరైన పోషకాలు అందడం వల్ల పంటలు ఆరోగ్యంగా పెరిగి, అధిక దిగుబడిని ఇస్తాయి, రైతుకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రసూల్ మరియు వినోద్ విహెచ్ఎ రమేష్, విఏఏ రాజేష్ పాల్గొన్నారు.

# కర్నూలులో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఏటీఎం కేంద్రం పక్కన ఈ రోజు ఉదయం సుమారు 9 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి మ ృతదేహం లభ్యమైంది. మ ృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆ వ్యక్తి చామనఛాయ రంగులో, మాసిన గడ్డంతో ఉన్నాడు. అతను ముదురు నీలం రంగు టీ-షర్టు మరియు అదే రంగు నిక్కరు ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తి ఎవరు, ఎక్కడి నుండి వచ్చారనేది ఇంకా తెలియరాలేదు. పోలీసులు మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మ ృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కర్నూలు 3 టౌన్ పోలీసులను సంప్రదించాల్సిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.సంప్రదించాల్సిన నంబర్లు: కర్నూలు 3 టౌన్ సీఐ: 9121101061 ల్యాండ్ లైన్ నెం: 08518-277187

# దళిత సమ్మేళన సభ ను జయప్రదం చేయండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10** ఈనెల 13న ఎమ్మిగనూరు పట్టణంలో కురి? కళ్యాణ మండపం నందు పార్టీలకతీతంగా తలపెట్టిన దళిత సమ్మేళన సభ" కు మాల, మాదిగ,బేడ, బుడగజంగాలు, ఎరుకుల సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ లు పిలుపునిచ్చారు. వారు బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల ఎస్సీ కాలనీలో డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముందుగా దళిత సమ్మేళన సభ కరపత్రంలను విడుదల చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... దళితులు పోరాటాలతో సాధించుకున్న అంబేద్కర్ భవన స్థలంలో నిధులు కేటాయించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. గోనెగండ్ల మండలంలో ప్రతి గ్రామం నుండి దళితులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల ఎంపీటీసీ తాయప్ప పాల్గొన్నారు.

# శిల్ప సేవా సమితి సేవలను రాజకీయంగా అడ్డుకోవడం సరికాదు... అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా...



## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** నంద్యాల నియోజకవర్గం లో కుటుంబం దశాబ్దానికి పైగా శిల్ప సేవా సమితి ద్వారా శిల్పా మినరల్ వాటర్, శిల్ప సహకార్ సూపర్ మార్కెట్, శిల్ప మహిళా సహకార బ్యాంక్ , శిల్పా స్కిల్ డెవలప్మెంట్ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం తెలిసిందే. ఐతే నాటి నుండి నేటి వరకు వివిధ పార్టీల ప్రభుత్వాలు అధికారం లో ఉన్నా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను అడ్డుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిలిపి వేయాలని, ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తూ కేవలం రాజకీయ దురుద్దేశంతో కక్ష సాధింపు చర్యలకు మంత్రి ఫరూక్ పాల్పడుతున్నారని, రాజకీయంగా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను రాజకీయంగా అడ్డుకోవడం సరికాదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహాకర్ బ్యాంక్ ద్వారా 138 మంది పేదింటి అక్కా చెల్లెమ్మలకు 21లక్షల 84వేల రూపాయల విలువగల చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... శిల్ప కుటుంబాన్ని రాజకీయంగా అడ్డుకోవాలని ఉంటే రాజకీయంగానే అడ్డుకోవాలి కానీ, శిల్పా సేవా సమితి ద్వారా ప్రజలకు చేస్తున్న నిస్వార్థపూరిత సేవలను అడ్డుకోవడం సరికాదని అది రాజకీయం కాదని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. నంద్యాల పట్టణంలో మంత్రి ఫరూక్ మాదిరి స్థలాలు ఆస్తులు లేవని, కాబట్టే ప్రభుత్వానికి సంబంధించిన మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి బాడుగలు చెల్లిస్తూ సేవలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే గతంలో ఉన్న ప్రభుత్వాలు, నాటి ప్రజా ప్రతినిధులు తమ సేవలను ఎన్నడు అడ్డుకోలేదని, నేడు మంత్రి ఫరూక్ కక్షపూరితంగా రాజకీయ దురుద్దేశంతో శిల్పా సేవా సమితి ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల అడ్డుకుంటున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో వైఎస్ఆర్ కళ్యాణమండపం ఖాళీ చేయించాలని, శిల్ప మహిళా సహకార బ్యాంక్, శిల్ప సహకార సూపర్ మార్కెట్ లను ఖాళీ చేయమని ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకు వస్తున్నారని చెప్పారు. తాము ప్రజలకు సేవలు అందించడానికి మాత్రమే ఈ కార్యక్రమాలను చేస్తున్నామని, ఇందులో ఎటువంటి లాభాపేక్ష లేదని స్పష్టం చేశారు. దేవుని మరియు ప్రజల ఆశీర్వాదాలు శిల్పా కుటుంబం పై ఉన్నంతకాలం నంద్యాల ప్రజలకు తాము సేవలను అందిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఈ సేవా కార్యక్రమాలను అడ్డుకొని నిలిపివేయడం ద్వారా శిల్ప కుటుంబానికి ఎటువంటి నష్టం



రాదని, లేదని, కేవలం పేద ప్రజలకు మాత్రమే నష్టం వస్తుందని అన్నారు. మంత్రి ఫరూక్ చేతనైతే సేవా కార్యక్రమాలను తమ కంటే అనేక రెట్లు చేయాలని , తాము చేస్తున్న సేవలను అడ్డుకోవడం ఏ మాత్రం సమంజసం కాదని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ లు శిథిలావస్థలో , నిరుపయోగంగా ఉన్న వాటిని శిల్పా సేవా సమితి నిబంధనల మేరకు వాటికి బాడుగను చెల్లిస్తూ తమ సొంత నిధులతో ఆ కాంప్లెక్స్ లను మరమ్మతులు చేసి ప్రజలకు సేవలను అందిస్తున్నామని తెలిపారు. అలాగే శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్లను నియోజకవర్గంలో దాదాపు 40 పైగా ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందిస్తూ పేద ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తున్నామని తెలిపారు. మహిళా సహకార బ్యాంకు ద్వారా పేద, నిరుపేద మహిళలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ వారి కాళ్లపై వాళ్లు నిలబడేటట్లు, కుటుంబానికి ఆసరాగా ఉండే విధంగా అతి తక్కువ వడ్డీరేట్లతో రుణాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్ప మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూరి?మ, మేనేజర్ హరి లీల సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# మాతృభూమికి కళార్చన ఉత్సవాలలో వ్యాసరచన పోటీలకు విశేష స్పందన.

**తెలుగు, ఆంగ్ల, హిందీ భాష లలో జూనియర్, సీనియర్ విభాగాలలో వ్యాస రచన పోటీలు**

**బుధవారం జూనియర్,సీనియర్ విభాగాలలో తెలుగు,ఆంగ్ల భాషలలో వక్తృత్వ పోటీలు**



**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో నిర్వహిస్తున్న మాత ృభూమికి కళార్చన పోటీలలో భాగంగా మంగళ వారం తెలుగులో " స్వరా?ంధ్ర- ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి మీ ఆలోచనలు " అంశంపై, ఆంగ్లంలో "సమాజంలో పెరుగుతున్న అవినీతి, దాని ప్రభావం, ఎలా నిరోధించాలి" అంశంపై, హిందీలో " స్ఫూర్తి కలిగించే నచ్చిన గొప్ప దేశ నాయకుని జీవిత విశేషాలు " అన్న అంశంపై వ్యాసరచన పోటీలు జూనియర్ ,సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. 500 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి క ృష?, సహాయ కార్యదర్శి డిసిపి శర్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన సభ్యులు మజీద్, మధు వెంకటేశ్వర్లు,సూర్య, ఇస్మాయిల్ పోటీలు పర్యవేక్షించారు.

**బుధ, గురు వారాలలో నిర్వహించే పోటీలు:** తెలుగు, ఆంగ్ల భాషలలో జూనియర్, సీనియర్ విభాగాలలో వక్తృత్వపు పోటీలు. ఉదయం 10 గంటలకు తెలుగులో "విద్యార్థి దశలో చదువుతో పాటు కలలు మరియు క్రీడల ప్రాధాన్యత" మధ్యాహ్నం 2 గంటలకు ఆంగ్లంలో" కృత్రిమ మేధ ప్రయోజనాలు, దుష్పరిణామాలు" అన్న అంశంపై, హిందీలో గురువారం 12 గంటలకు "దేశ రక్షణలో సైనికుల త్యాగ నిరతి" అంశంపై వక ృత్వ పోటీలు జరుగుతాయి.

# ప్లాస్టిక్ తయారుచేసే పరిశ్రమలు మూయించండి.

**పరిశ్రమలకు అనుమతులు ఇవ్వదు.**

**చిన్న వ్యాపారులపై గొడ్డలితో నరకొద్దు.**

**పరిశ్రమలు బంద్ అయితే ..సమస్య ఉండదు.**

**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** ప్రభుత్వాలు పెద్ద,పెద్ద పరిశ్రమలకు అనుమతులు బందు చేస్తే ప్లాస్టిక్ తయారు ఉండదు.ప్లాస్టిక్ తయారుచేసే పరిశ్రమలు మూయిస్తే ఇబ్బందులు ఉండవు.ప్రభుత్వం,అధికారులు ప్లాస్టిక్ నివారణకు ఎన్ని చేసినా సమస్య పరిష్కారం కాకపోగా ప్రచారం,అవగాహనలు డబ్బు ఖర్చుతప్ప ఫలితం ఉండదు.పరిశ్రమల్లో తయారయ్యే ప్లాస్టిక్ కవర్లు హోల్సేల్,రిటైల్ వ్యాపారులవద్దకు వస్తున్నాయి కాబట్టే వ్యాపారాలు చేస్తున్నారు.ప్రొడక్షన్ చేసేవారిపై చర్యలు తీసుకుంటే ఎక్కడా ఇబ్బందులు ఉండవు.పరిశ్రమలపై చర్యలు తీసుకోకుండా చిన్న వ్యాపారులను గొడ్డలితో నరికినట్టు వారిపై అధికారులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసం.పర్యావరణ పరిరక్షణకు వ్యాపారులు సైతం సిద్ధమే అని చెప్పుకొస్తున్నారు.ప్రభుత్వం,అధికారులు కొన్ని రోజులు హడావిడి చేసి షరా మామూలే అన్న చందంగా మారిపోతుంది.ప్రభుత్వం ఇటీవల ప్రతి ఇంటికి ప్లాస్టిక్ నిషేధం చర్యల్లో భాగంగా ఒక బ్యాగ్ ఇస్తామని చెప్పి ఒక రోజు కొన్ని బ్యాగులు పంచి ఫోటోలకు పోజులు ఇచ్చి మమా అనిపించుకున్నారు.ఇంటింటికి ఇస్తామని ప్రచారం చేసి ప్రచారాలకు పరిమితం అయ్యారు.ప్లాస్టిక్ నివారణ అధికారులు,వ్యాపారులతో నివారణ చేయడం అసాధ్యం.ప్రభుత్వం వాస్తవంగా ప్లాస్టిక్ నివారణ ఖచ్చితంగా చేయాలంటే పెద్ద పనేమి కాదు.ఎక్కడక్కడా ప్లాస్టిక్ తయారుచేసే పరిశ్రమలను కొంత గడువు ఇచ్చి తయారు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది.ఈ నేపథ్యంలోనే నంద్యాలలో చిన్న వ్యాపారులపై మున్సిపల్ అధికారులు విధి నిర్వహణలో భాగంగా దాడులు నిర్వహిస్తున్నారు.నంద్యాల రిటైల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్డగాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో ప్లాస్టిక్ విక్రయాలు చేసే వ్యాపారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ శేషన్న ను కలిశారు.ఈ సందరరేగా మల్లికార్జున మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్లాస్టిక్ తయారు చేయకుండా నివారిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకుంటే తయారు కావు,మాకు సరుకు రవి చెప్పుకొచ్చారు.లక్షలు పెట్టి సరకు తెచ్చిన మాకు కొద్దిరోజులు విక్రయించరాదని చెప్పే అధికారులు కొన్ని నెలలు తర్వాత ప్లాస్టిక్ కవర్లు కావాలని కోరుతున్నారు.పెద్ద,పెద్ద రాజకీయ నేతల సమావేశాల్లో లక్షల మంది ప్రజలు హాజరైతే ప్లాస్టిక్ వాడకుండా సమావేశాలు జరుగుతాయా అని ప్రశ్నించారు. ప్రజలు పాత కాలంలో మాదిరి సంచులు తెచ్చుకుంటే సరుకులు ఇవ్వడానికి ఇబ్బంది లేదన్నారు.ఫ్యాషన్ ప్రపంచంలో ఎవరు ఉన్నారని పరిష్కారమార్గం పరిశ్రమల్లో ప్లాస్టిక్ తయారు నివారణ ఒకటే మార్గం అన్నారు.చిన్న వ్యాపారులపై అధికారులు కనికరించాలని కోరారు.ప్రభుత్వం,అధికారులు పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పై స్థాయిలో కట్టడి చేయాలని అన్నారు.



# నూతన సబ్ రిజిస్టర్ గా ఈ శ్రీనివాసులు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి నూతన సబ్ రిజిస్టర్ గా ఈ శ్రీనివాసులు ఈరోజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ గా 1995లో ఫస్ట్ జాయినింగ్ మడకశిర నందు విధులు నిర్వహించారని తెలిపారు. అనంతరం వివిధ మండలాలలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తూ కదిరి నుండి నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. కార్యాలయంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని అన్నారు. ప్రజలు స్లాట్ బుకింగ్ చేసుకోగ కేవలం 10 నిమిషాలలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ ప్రక్రియ ముగిస్తుందని అన్నారు. కార్యాలయంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ అందిస్తానని అన్నారు.

# ఉపాధ్యాయులతో డిప్యూటీ డి ,ఈ ఓ, డీకే, శంకర్ ప్రసాద్ సమావేశం



**దొర్నిపాడు సెప్టెంబర్ పది పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని .కొత్తపల్లి, దొర్నిపాడు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలను బుధవారం నంద్యాల జిల్లా డిప్యూటీ, డీ,ఈ,వో డీకే ,శంకర్ ప్రసాద్ తనిఖీ చేసినట్లుమండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ10 వ తరగతి విద్యార్థులకు అవసరమైన సలహాలుసూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు, అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు 1అదనపు తరగతుల నిర్వహణ, %ఎఅఎఖుఅయిఖశ్రీఱ% కార్యక్రమం అమలు, 1 పరీక్షలలో విద్యార్థుల సామర్థ్యములు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# మండల సమాఖ్య అకౌంటెంట్లకు శిక్షణ



**పాణ్యం,సెప్టెంబర్ 10, పల్లె వెలుగు:** మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ నందు మంగళవారం నాడు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల మండల సమాఖ్య అకౌంటెంట్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్ డిఏ పథక సంచాలకులు వైబి శ్రీధర్ రెడ్డి హాజరై సిబ్బందిని రివ్యూ చేయడం జరిగినది.ప్రతి నెల మండల సమాఖ్య అకౌంటెంట్లు తప్పకుండా అన్ని రకాల పుస్తకాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ప్రతినెల చివరికంత జమా చెల్లింపుల నివేదికలు తయారు చేసుకోవలెను అని, అదేవిధంగా డబ్బు చెల్లింపు విషయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అన్ని విషయాలు మండల సమాఖ్య ప్రతినిధులు సిబ్బంది సమక్షంలో పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.కాబట్టి ప్రతి లావాదేవీలకు సంబంధించినటువంటి రసీదులు ఓచర్లు తప్పకుండా సక్రమంగా ఉండే లాగ చూసుకోవాలి అని అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎల్ సి సి లను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు కేటాయించిన మండలాలకు సంబంధించినటువంటి పుస్తకాలను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపారు.ఈ సమావేశానికి డిపిఎంఐబి నాయక్,ఏరియా కోఆర్డినేటర్ ఏఎన్ ప్రసాద్,ఏపీఎంఐబి పుణ్యవతి,మండల సమాఖ్య సభ్యులు హాజరయ్యారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనముగా

## ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ కార్యక్రమం.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక శ్రీ రామక ృష? డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ ఈ ఎన్ టి సర్జన్, ఐఎంఏ నంద్యాల ప్రెసిడెంట్, డాక్టర్ మధుసూదన్ రావు , న్యూరో సైకియాట్రిస్ట్, జి ఎస్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ అరీఫ భాను , కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృషా?రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రతి కళాశాలలో నిర్వహించి విద్యార్థులలో ఆత్మహత్యలపై అవగాహన కలుగజేయమని తెలిపారు. మీకు వాటి మీద అవగాహన కల్పించి, ఆత్మహత్యలు నివారించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే ఎంతో బిజీగా ఉన్నప్పటికి డాక్టర్ మధుసూదన్ రావు మరియు డాక్టర్ అరిఫా గారు ఇక్కడికి వచ్చి మీకు ఆత్మహత్యల మీద అవగాహన కలిగించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు . ఇప్పుడు ఎక్కువగా చిన్న చిన్న విషయాలకి ఆత్మహత్య ప్రయత్నాలు మరియు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని తెలిపారు. మనం పురాణాల్లో చూసిన కూడా రామాయణంలో తెల్లవారితే రాముడికి జరగాల్సిన పట్టాభిషేకం కైకేయి వలన జరగకుండా అరణ్యవాసం చేయాల్సి వచ్చిందని అన్నారు. ఇటువంటి పెద్ద పెద్ద విషయాలు జరిగిన వారు ఓపిక మరియు సానుకూలత కలిగి ముందుకు వెళ్ళారు. మీరు కూడా ఆ విధంగా ఓపిక మరియు ధైర్యం కలిగి ఇటువంటి సమస్య ఎదురైనా ముందుకు వెళ్లాలని సూచించారు. మీ పుట్టుక మీకు మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా అవగాహన కలిగి ఉందని, అందరికీ ఇటువంటి వాటి పై అవగాహన కల్పించడం మీ బాధ్యత అని తెలియజేశారు. ముఖ్యఅతిథి డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10వ తేదీన ఆత్మహత్య నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటామని, ఇది జరుపుకోవడానికి ముఖ్య కారణం అందరిలో అవగాహన లేకపోవడమే అని అన్నారు. ఆ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. దేవుడు ఇచ్చిన జన్మకి ప్రతి ఒక్కరికి ఒక కారణం ఉంటుందని, అందుకు మనం క ృషి చేయాలి కానీ మనం చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం వరకు వెళ్తున్నాం అని తెలిపారు. ఎక్కువగా ఇవ్వదనే చనిపోతున్నారని , దానికి పెద్ద పెద్ద కారణాలు ఏమి కాదని, చిన్న చిన్న విషయాలకు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎక్కువగా ఈ ఆత్మహత్యలు చేసుకోవడానికి మూడు ముఖ్య కారణాలు 1. అంచనాలు(%వఞజూవమ్ఖ్ఆశీఅం%)మనము ఒక పని గురించి ఎక్కువగా అంచనాలు వేయడం అది జరగలేదు అని నిరాశ చెంది చనిపోవడం, 2. పోల్చుకోవడం (%ఎశీఎజూఖతీఅంశీఅ%) నీ దగ్గర ఉన్నదానితో సర్దుకుపోకుండా ఇతరులతో పోల్చుకోవడం,3. నిందించుకోవడం (%ఎశ్రీఖఎఅఅస్త్ర%) మిమ్మల్ని మీరు నా దగ్గర అవి లేవు ,ఇవి లేవు అని నిందించుకుంటూ ఉండడమని అన్నారు. ఇది ముఖ్యంగా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు, ఆత్మహత్య చేసుకోకుండా ఉండడానికి 1. అంగీకరించడం (%ఖఎఎవజ్%) ఇటువంటి సమస్య వచ్చినా దానిని మనం అంగీకరించి ముందుకు వెళ్లాలి,2. సర్దుకుపోవడం (%ఖఎంయిబర్%) ఇటువంటి సమస్య వచ్చినా సర్దుకుపోతూ , ఓపిక కలిగి ఉండాలి,3. మార్పు (%ఎష్ట్రఖఅస్త్రవ%) మిమ్మల్ని మీరు ఎప్పటికి అప్పుడు ఆ పరిస్థితికి తగ్గట్లు మార్చుకోవాలి. ఇవి ఆత్మహత్య ప్రయత్నాలు, ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండడానికి ఈ మూడు కారణాలు ఉపయోగపడతాయి అని తెలిపారు. అలాగే మీకు ఎటువంటి సమస్యలు వెంటనే ఆత్మహత్య ప్రయత్నాలు చేసుకోకుండా వైద్యులను కూడా సంప్రదించవచ్చని, మీరు రేపటి మన దేశ భవిష్యత్తు ఇటువంటివన్నీ చేసుకుంటూ వెళ్తే మన దేశం అభివ ృద్ధి చెందలేదు అని తెలిపారు. మీ చేతుల్లోనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని , అందుకు మీరు ఇటువంటి పనులు చేయకుండా అవగాహన కలిగి అందరికీ తెలియజేయాలి అని తెలిపారు. మరో ముఖ్య అతిథి ఆరీఫా భాను మాట్లాడుతూ మనము ఎక్కువగా అన్ని విషయాల గురించి మాట్లాడుతూ ఉంటాము కానీ ఈ ఆత్మహత్యల గురించి దీనిని ఎలా తగ్గించాలి, ఎటువంటి వాటి గురించి తక్కువగా మాట్లాడుతాము, కానీ ఈ మధ్యకాలంలో ఆత్మహత్యలు అనేవి చాలా ఎక్కువ అయ్యాయని తెలిపారు. వీటికి చిన్న చిన్న కారణాలు, ఎగ్జామ్స్ లో ఫెయిల్ అయ్యారని, మార్క్స్ తక్కువ వచాయి అని ఇటువంటి చిన్న చిన్న వాటికే ఆత్మహత్యల వరకు వెళ్తున్నారని తెలిపారు . ఎక్కువ నిరాశ, ఒత్తిడి వాళ్ళ ఇవి జరుగుతున్నాయి. ఇటువంటి చిన్న చిన్న వాటికి ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల మీ కంటే ఎక్కువగా మీ కుటుంబం బాధపడాల్సి వస్తుంది. మనం జీవించే ఈ జీవితానికి అంటూ ఒక అర్థం ఉండాలి, మన వల్ల సమాజం అభివ ృద్ధి చెందే విధంగా ఉండాలి. ఇందుకు మీరు ఇటువంటి పనులు చేయకుండా అందరికీ వీటి మీద అవగాహన కలిగించాలి అని తెలియజేశారు. అలాగే డాక్టర్ మధుసూదన్ రావు మరియు ఆరిఫా భాను విద్యార్థులకు వీటి మీద ఉన్న సందేహాలను అడిగి తెలుసు కోని వాటి గురించి చక్కగా వివరించారు. రత్న రామిరెడ్డి మేడం మాట్లాడుతూ అవగాహన, ముందస్తు మద్దతు మరియు స్థితిస్థాపకత-నిర్మాణం అనే థీమ్ పై అందరికీ అవగాహన కలుగజేయాలని కార్యక్రమం నిర్వహించడం జరిగిందని , ఇప్పుడు ఎక్కువగా అందరూ మెదడు కంటే ఏఐ అనే క ృత్రిమ మేధస్సు ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, ఆలోచించే శక్తిని కోల్పోతున్నాం అని తెలిపారు. ఆలోచించే శక్తి కోల్పోవడం వల్ల ఒత్తిడికి గురై చిన్న చిన్న విషయాలకి ఆత్మహత్యలు చేసుకుంటున్నారూ. ఈ ఆత్మహత్యలు తగ్గాలి,వీటి మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు అయినా డాక్టర్ మధుసూదన్ రావు ని మరియు అరిఫా భాను ని గౌరవ పూర్వకంగా సన్మానించారు. చివరగా ఈ కార్యక్రమాన్ని జాతీయ గేయ ఆలాపనతో ముగించారు.

## దేశ పురోగతికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మార్గదర్శకత్వం కీలకం

### నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు శుభాకాంక్షలు-



**నంద్యాలప్రతినిధి:: ప్రతినిధి సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాక ృష?న్ కి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు. దేశ రాజకీయాలలో అత్యున్నత స్థానం గల ఉప రాష్ట్రపతి పదవికి రాధాక ృష?న్ ఎన్నిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అభిరుచి మధు మాట్లాడుతూ, "రాధాక ృష?న్ నాయకత్వంలో దేశం మరింత అభివ ృద్ధి సాధిస్తుంది. ప్రధాని నరేంద్ర మోడి దూరద ృష్టి, ఆత్మనిర్భర భారత్ లక్ష్యం సాధనలో ఉప రాష్ట్రపతి కీలక పాత్ర పోషిస్తారని నమ్ముతున్నాం. భారత దేశం అంతర్జాతీయ వేదికలపై మరింత గౌరవాన్ని సంపాదిస్తుంది" అని అన్నారు. అలాగే, ప్రజల ఆశయాలు, విలువలను ప్రతిబింబిస్తూ దేశంలో ప్రజాస్వామ్య పునాదులను బలపరిచే విధంగా సీపీ రాధాక ృష?న్ క ృషి చేస్తారని ఆకాంక్షించారు. "దేశంలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు, అభివ ృద్ధి అందించే దిశగా ఉప రాష్ట్రపతి మార్గదర్శనం వెలకట్టలేనిది అవుతుంది" అని అభిరుచి మధు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన, "బిజెపి కేంద్రమంత్రి వర్గం, రాష్ట్ర నాయకత్వం చూపిస్తున్న మార్గంలోనే ఉప రాష్ట్రపతి కూడా దేశాన్ని కొత్త శిఖరాలకు చేర్చుతారు. దేశం సర్వాంగ సుందరంగా, ఆత్మనిరరేంగా ఎదగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా కమిటీలు..



**మహానంది, పల్లె వెలుగు** ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా కమిటీలు ఏర్పాటు చేసినట్లు మహానంది గణేష్ కేంద్ర ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు మాదాల వీర మహేష్ పేర్కొన్నారు. బుధవారం మహానందిలో జరిగిన సమావేశంలో గణేష్ కేంద్ర సమితి, శ్రీ మహానందిశ్వర పరిరక్షణ సమితి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. గణేష్ కేంద్ర ఉత్సవ సమితి గౌరవ సలహాదారుగా లక్కాకుల చిన్న కాశన్న గౌరవ అధ్యక్షులుగా మాదాల వీర మహేష్ అధ్యక్షునిగా భూమా సుబ్బరామయ్య ప్రధాన కార్యదర్శిగా మురళి కోశాధికారిగా గుద్దేటి నాగరాజు ఉపాధ్యక్షులుగా గాజులపల్లె మహేంద్ర గోపవరం చంద్ర మహానంది రామచంద్రుడు సహాయ కార్యదర్శిగా అబ్బిపురం సుబ్బరాయుడు బొల్లవరం సత్య హరిచంద్ర ప్రసాద్ బుక్కాపురం చందు లతోపాటు మరో 20 మందితో కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అదేవిధంగా శ్రీ మహానందీశ్వర పరిరక్షణ సమితి సభ్యులుగా గౌరవ సలహాదారుగా రామక ృష? గౌరవ అధ్యక్షులుగా తోట కిట్టు అధ్యక్షులుగా పన్నెంగి రమణయ్య కోశాధికారిగా సుబ్బరాయుడు ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శిగా శివ ఉపాధ్యక్షులుగా ఆర్ఎస్ గాజులపల్లె మల్లికార్జున పుట్టుపల్లి రామచంద్రుడు వీర మహేష్ సహాయక కార్యదర్శిగా మా రెడ్డి రామయ్య, గాజులపల్లె మహేంద్ర గుద్దేటి నాగరాజు లను ఎన్నుకున్నారు. మరో 20 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా కమిటీలో పనిచేస్తాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది గణేష్ ఉత్సవాలకు సహకరిస్తామని తెలిపారు. శ్రీ మహానందీశ్వర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భక్తుల సమస్యలను ద ృష్టిలో పెట్టుకొని పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

## నెమళ్ళ కుంటలో ఉచిత వైద్య శిబిరం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమలకుంట చెంచుగూడెంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు దినేష్ కుమార్, సమీరాల ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో మలేరియా వ్యాధుల గురించి పరిసరాల పరిశుభ్రత గురించి గిరిజనులకు అవగాహన కల్పించారు. గరవేతులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పిల్లలకు వ్యాక్సినేషన్ వేయించడం వల్ల ఒ నగురే ప్రయోజనాలను గురించి వైద్య సిబ్బంది వివరించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్న కారణంగా కాచి వడపోసిన నీటిని తాగాలని వారికి సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కూడా గిరిజన పుత్రులకు తెలియజేశారు. అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శృతి హెల్త్ అసిస్టెంట్ మోహన్ నాయక్ ఏఎన్ఎం వనజ ఆశా వర్కర్లు శివగంగా, అంకమ్మ,సుమలత, చిన్నమ్మలు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా ఏర్పాటుకు సహకరించండి

### ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు వినతి పత్రం.

### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 10** ఆదోని జిల్లా ఏర్పాటుకు సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మర్యాద పూర్వకంగా కలిసిన ఆదోని శాసన సభ్యులు డాక్టర్ పార్థసారథి. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో అనంతపురంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో హాజరైన కూటమి ప్రభుత్వ అతిరథ మహారథులు. ఆదోని ని నాలుగు మండలాలుగా విభజించి ఆదోని అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కోరారు.

## అంటరానితనాన్ని నిర్మూలించడానికి లక్ష మందితో కవాతు నిర్వహిస్తాం

**అంటరానితనాన్ని రూపుమాపడానికి లక్ష మంది దళిత గిరిజనులతో నల్ల కండువాలా కవాతు.**

**జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగ.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 10** జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం ఆదోని టౌన్ ప్రైవేట్ ఆవరణం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి,ఈ సందరరేగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు వచ్చిన దళిత గిరిజనలపైన దాడులు హత్యలు, మానభంగాలు, కుల వివక్షత, అంటరానితనం తగ్గడం లేదు, వీటిని అరికట్టడంలోన ప్రభుత్వాలు, పోలీస్ అండ్ రెవెన్యూ వ్యవస్థ కూడా విఫలమవుతున్నది. లిఅందుకనే త్వరలో కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం ఆదోని టౌన్ గడ్డపైన లక్ష మంది దళిత గిరిజనులతో కవాతును జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నాము. ఆదోని నియోజకవర్గలో కుల వివక్షత అంటరానితనం దాడులు హత్యలు మానభంగాలు, ఆలయ ప్రవేశాలు జరగనివ్వకుండా,రెండు గ్లాసుల పద్ధతి, ఎస్సీ ఎస్టీ కేసులను నీరు కార్చడం నేటికీ జరుగుతూనే ఉంది. వీటి అన్నిటిని రూపుమాపడానికి దళిత గిరిజనులు చేయి చేయి కలిపి ముందుకు వచ్చి, కొంతమంది ఆధిపత్య కులాలకు వెన్నులో వణుకు పుట్టించే విధంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘము నల్ల కండువాలా కవాతును ఏర్పాటు చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మాదాసుల రాజబాబు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

### ప్రజలకు సాయం చేయడంలో ఆపద్బాంధవుడు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి.





**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 10** ఈరోజు ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఆగస్టు 20వ తేదీన ప్రమాదవశాత్తు 5వ తరగతి చదువుతున్న 6 మంది విద్యార్థులు నీటి కుంటలో పడి మ ృతి చెందడం జరిగింది. 6మంది విద్యార్థుల కుటుంబాలకు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఒక్కో కుటుంబానికి 50,000 వేల రూపాయలు చొప్పున సహాయం చేయడం జరిగింది. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ముందుగా 6 మంది విద్యార్థులకు సంతాపం తెలుపుతూ విద్యార్థుల కుటుంబాలకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని అని అన్నారు. కుటమి ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేయడం కాని ప్రజలను చాలా చులకనగా చూస్తున్నారు. నేను స్వయానా జిల్లా కలెక్టర్ తో మాట్లాడితే జిల్లా కలెక్టర్ నాకు చెప్పింది ఏమంటే మేము అంతా రిపోర్ట్ పైకి పంపించాం అని అన్నారు తప్ప ఇంతవరకు ఆ కుటుంబాలకు భరోసా కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వానికి మానవత్వం అనేది లేదు. కుటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అనుకుంటున్నారు తప్ప,అవి ఏమాత్రం ప్రజలకు అందలేదని వాళ్లకు తెలియడం లేదు కూటమి ప్రభుత్వం ఆ 6 కుటుంబాలకు సహాయం చేసేంతవరకు నేను పోరాడుతూనే ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకులు కానీ,అధికారులు కానీ మాకు ఇంతవరకు ఏ భరోసా ఇవ్వలేదని అని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అలాగే నేను కూడ అండగ ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## హలో విద్యార్థి - ఛలో కడప.

### ఏ.ఐ.ఎస్.బి 9వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండీ.

### అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ ఐ ఎస్ బి) 9వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

### ఏ ఐ ఎస్ బి ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.వి. సుందరరామరాజు, రామినేని రాజునాయుడు పిలుపు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్** 2025 సెప్టెంబర్ 10వ తేదీ నంద్యాల ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో ఏ.ఐ.ఎస్.బి (ఏ ఐ ఎస్ బి) జిల్లా అధ్యక్షులు తెలుగు మహేష్ అధ్యక్షతన జరిగిన గోడ ప్రతి విడుదల చేశారు. ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో పి.వి, సుందరరామరాజు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు, అఖిల భారత యువజన లీగ్ ఏఐవైఎల్ (ఏ ఐ వై ఎల్) రాష్ట్ర కన్వీనర్ టి.రవీంద్రనాథ్ , ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి , ఏ ఐ వై ఎల్ పాణ్యం డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్ (చిరు)పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సుందర రామరాజు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ ఐ ఎస్ బి 9వ జాతీయ మహాసభలకు 19 రాష్ట్రాల నుండి350 మంది ప్రతినిధులు పాల్గొనున్నారు. ఆంధ్రప్రదేశ్ కడపలో 2025 సెప్టెంబర్ 12 విద్యార్థి ప్రదర్శన బహిరంగ సభ జరగనున్నాయి. సెప్టెంబర్ 13,14 తేదీలలో ప్రతినిధుల సభ జరగనున్నది అని తెలిపారు. ఈ మహాసభలలో జాతీయస్థాయిలో విద్యా విధానంపై చర్చ జరగనున్నది,విద్య వైద్యం ప్రైవేటీకరణపైపలు తీర్మానాల రూపంలో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, జాతీయస్థాయిలో నూతన కమిటీ ఎన్నిక ఈ మహాసభల్లో జరగనున్నదని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ మహాసభలు కడపలో జరుపుకోవడం , ఈ దేశ విద్యా విధానంపై కార్యచరణ రూపొందించడం కోసం జరిగే ఈ మహాసభల జయప్రదానికి మీ అందరి సహకారాన్ని కోరుతున్నాము అని అన్నారు.



# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ.



పల్లె వెలుగు నంద్యాల. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక నంద్యాల జిల్లా ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల,మునిసిపాలిటీ లలో ఎంపిడిఓ మరియు మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల మునిసిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఎం.గురుస్వామి,కె.సుధాకర్,జయవర్ధన్,పద్మావతి,ఉమామహే శ్వరి,వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1.25 లక్షల మంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చడంలో నిబద్ధులై పనిచేస్తున్నారని,అదేవిధంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి కార్యక్రమం మరియు ప్రతి సర్వేల కొరకు ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలో అనేక తీవ్ర అవమానాలకు గురవుతూ,ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నప్పటికి విధులు నిర్వహిస్తున్నామని,అయితే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రధాన సమస్యలైన ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను వెంటనే వారి మాత ృశాఖలకు అప్పజెప్పి,విభాగాల వారీగా అన్ని జిల్లాలో సీనియారిటీ జాబితాలను విడుదల చేసి అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని, స్టేషన్ సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే విధంగా ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలని, గత ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఆలస్యంగా జరగడం వల్ల రావాల్సిన,అరియర్స్ మరియు నోష్నల్ ఇంక్రిమెంట్లు తక్షణమే మంజూరు చేయాలి. అదేవిధంగా ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన ఉద్యోగులకు ఏ.ఏ.ఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలనే ప్రధాన సమస్యలను 15 రోజుల్లో పరిస్కారం చేయాలని గ్రామ వార్డు సచివాలయ శాఖ డైరెక్టర్ కి రాష్ట్ర జేఏసి ఆధ్వర్యంలో నోటీసు అందించడం జగిందని,లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఉద్యోగుల నియమనిబంధనలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జగదీశ్వర రావు,,సంపత్ కుమార్,యజ్ఞేస్, మహబూబ్ జిషన్,రామక ృష?,మురళీమోహన్, రామాంజ నేయులు, రాంబాబు,చిన్న సుబ్బారాయుడు, నవీన్,కరీం హిరణ్మయి,జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏక్తా యాంటీ కరప్షన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఫర్మానిసిద్ధికి అకాల మరణాం సమస్త కు తీరని లోటు.



పల్లె వెలుగు నంద్యాల. ఎక్తా ఆంటీ కరెప్షన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పర్మాన్ సిద్ధికి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎక్తా ఆంటీ కరప్షన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ తెలిపారు. ఫర్మన్ సిద్ధికి గారు2016 వ సంవత్సరము లో ఈ సంస్థను స్థాపించి అవినీతికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచే విధంగా నిజాయితీతో సేవలందించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం ఈ సంస్థకే కాకుండా సమాజానికి కూడా తీవ్ర నష్టంగా భావిస్తున్నామని అల్తాఫ్ తెలిపారు ఏక్తా ఆంటీ కరెక్షన్ నంద్యాల ఇంచార్జ్ శివరామిరెడ్డి మాట్లాడుతూ మా జాతీయ అధ్యక్షులు ఫర్మాన్ సిద్ధికి మరణం మా సంస్థకు తీరని లోటుగా భావిస్తున్నామని వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా అని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితులలో సమాజంలో అనేక రకాల అవినీతి జరుగుతా ఉన్నదని వాటిని అరికట్టాలంటే నిజమైన దేశభక్తి కలిగి నిజాయితీతో పని చేయదలచిన యువకులు ఎంతో అవసరం అని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్తాఫ్, నంద్యాల జిల్లా ఇన్చార్జి శివరాం రెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు షేక్షావలి, నంద్యాల జిల్లా కార్యదర్శి సాంబావరం అబ్దుల్లా, సభ్యులు అక్తర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బసాపురం గ్రామంలో యూరియా పంపిణీ



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 10 ఈరోజు ఆదోని మండలంలోని బసాపురం గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదోని బి. బాలవర్ధి రాజు, మండల వ్యవసాయ అధికార బి.వి.జి. సుధాకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈరోజు బసాపురం గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు కలిపి మొత్తం 75.6 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా రైతు సోదరులకు నానో యూరియా వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలు, దాని సమర్థత, మరియు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు.అలాగే వరి సాగు చేసిన ప్రతి రైతు సోదరునికి తగినంత యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం లో భాగంగా అధికారులు వరి పంట పొలాలను సందర్శించి, పంటల పెరుగుదల పరిస్థితులు మరియు ఎరువుల వినియోగంపై ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. సతీష్,ఎంపీఈఓ టి.చిన్న అయ్యన్న, గ్రామ వ్యవసాయ సహాయకుడు టి. వీరేష్ మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# టీకాలు ఆరోగ్యానికి అభయం.. డాక్టర్ అమర్నాథ్ రెడ్డి.





రుద్రవరం. పల్లె వెలుగు: నేటి బాలల ఆరోగ్యమే రేపటి దేశ భవితవ్యాన్ని నిర?యిస్తుందని విజ్ఞానవంతులైన పౌరులుగా బాలలు ఎదగడానికి టీకాలు దోహదపడతాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలమూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-4ను సందర్శించిన ఆయన అక్కడ నిర్వహిస్తున్న సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమం మరియు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం క్రింద పిల్లలు పుట్టినప్పటినుంచి 16 సంవత్సరాల వరకు వచ్చే క్షయ ,పోలియో, కోరింత దగ్గు, ధనుర్వాతం కామెర్లు, తట్టు మొదలగు జబ్బులు రాకుండా ప్రతి బుధవారం మరియు ప్రతి శనివారం అంగన్వాడి సెంటర్ మరియు సచివాలయాలలో టీకాలు వేయు కార్యక్రమం కొనసాగుతుందని మరియు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం క్రింద పిల్లలలో పుట్టుకతో వచ్చే గ్రహణం మొర్రి, అంగిట్లో చీలిక, వంకర పాదాలు, పంటి లోపాలు చిన్నతనంలో వచ్చే రక్తహీనత, రే చీకటి, రికెట్స్, గాయిటర్ మొదలగు పౌష్టికాహార లోపాలు పసిప్రాయంలో వచ్చే చెవిలో చీము, వాపు, పంటి సమస్యలు, మూర్చ %ం% చర్మ వ్యాధులు మరియు వయసుకు తగ్గ శారీరక మానసిక పెరుగుదల లేకపోవడం అంగవైకల్యం తదితర లోపాలను ఆదిలోనే గుర్తించి తగు చికిత్సలు మరియు జాగ్రత్తలు తీసుకుంటే చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదుగుతారని తద్వారా భవిష్య భారతం ఆరోగ్యదాయకంగా ఉంటుందని తెలియజేశారు .

# వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన..... వ్యవసాయ అధికారిని సుమతి



రుద్రవరం.పల్లె వెలుగు : వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. బుధవారం మండలంలోని డి. కొట్టాల గ్రామంలో , మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో నానో యూరియా ని 500 %ఎత్రీ% ని నర్సిరెడ్డి అనే రైతు పొలంలో డ్రోన్ ద్వారా పిచికారి చేయడం జరిగినది. రైతులందరికీ నానో యూరియా గురించి వాటి ఉపయోగాల గురించి వ్యవసాయ అధికారిని వివరించడం జరిగింది. అలాగే యూరియా బస్తాకు మరియు నానోయూరియాకి గల వ్యత్యాసాన్ని పాంప్లెట్ రూపంలో రైతులకు అందజేసి రైతుల ద్వారానే వివరించడం జరిగినది. రైతులు ముఖ్యంగా 45 కేజీల యూరియాను తగ్గించి నానో యూరియాను వాడడం వలన మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. నానో యూరియా వాడడం వలన 80% నత్రజని పంటకు అందుతుందని అలాగే దీని ప్రభావం 8 నుంచి 10 రోజులు ఉంటుందని రవాణా ఖర్చు ఉండదు పర్యావరణానికి మరియు భూమికి ఎటువంటి హాని కలిగించదు సంవత్సరం వరకు నిల్వ ఉంచుకోవచ్చు మొత్తం ఒక ఎకరాకు 500 %ఎత్రీ% సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రవితేజ, దినేష్ కుమార్, శ్రీకాంత్, శివ క ృష? మరియు నాగిరెడ్డి, రామక ృష?రెడ్డి, నారాయణరెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లాలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ ఎంపిక ఇంటర్వ్యూలు విజయవంతంగా పూర్తి.



పల్లె వెలుగు నంద్యాల నంద్యాల జిల్లాకు సంబంధించి బుధవారం జిల్లా రవాణా అధికారి కార్యాలయం ఛాంబర్లో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ పోస్టుల ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి కే.తులసీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలను జిల్లా రవాణా అధికారి, నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, ఆఫీస్ సూపరింటెండెంట్ (నంద్యాల డిపో), ఎస్సీ కార్పొరేషన్ కర్నూలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.మొత్తం 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో 10 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో ఒక మహిళా అభ్యర్థి ఉన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సీనియారిటీ మరియు వయస్సు ప్రమాణాల ఆధారంగా ఎంపిక జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శివశంకర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం వినయ్ కుమార్, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్పెక్టర్ ఏ సుధాకర్ ఎస్సీ కార్పొరేషన్ ఈవో ఎం విజయలక్ష్మి, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కంబలూరులో ప్రభలుతున్న విష జ్వరాలు.







## అందని వైద్య సేవలు. వైద్యం కోసం పట్టణాలకు వెళు తున్న రోగులు.

రుద్రవరం. పల్లె వెలుగు : ఆరోగ్యం మహాభాగ్యం ఆరోగ్యంగా ఉన్నవారు సంతోషంగా తమ పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తారు. అయితే రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి రోగాలు వస్తే వైద్యం చేయించుకోలేక పనులు చేసుకోలేక అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. రుద్రవరం మండలంలోని పెద్ద కంబలూరు ఎస్సీ కాలనీలో దాదాపు 400 కుటుంబాలు జీవిస్తున్నాయి, 1500కు పైగా జనాభా కలిగిన ఎస్సీ కాలనీలో విష జ్వరాలు ప్రబలి కాలనీవాసులను బెంబేలెత్తిస్తున్నాయి. కాలనీలో గత నాలుగు రోజుల నుంచి విష జ్వరాలు అధికం కావడంతో సరైన వైద్యం అందక ఇళ్లలోని మంచాలపై మగ్గుతున్నారు. ఎస్సీ కాలనీకి చెందిన శాంతి దివ్య ,సుభాష్, నాగమణి, బాబు, వరమయ్య, రాజమ్మ, రజిని, ఓబులేసు లతోపాటు మరో 20 మంది జ్వరాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వీరికి గ్రామంలో ఉన్న హెల్త్ సెంటర్లో సరైన వైద్యము అందకపోవడంతో పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. పట్టణాలకు వెళ్లి వైద్యము చేయించుకోవడానికి స్తోమత లేనివారు ఇళ్లలోనే మంచాలపై మగ్గుతున్నారు. అలాగే కాలనీలోని చర్చి సమీపంలో ఉన్న గుంతలో చెత్తాచెదారం మురికి నీరు చేరి దోమలు వ ృద్ధి చెంది పారిశుద్ధ్యం లోపించడంతో కాలనీవాసులు దోమల బారిన పడి అనారోగ్యాల పాలవుతున్నారు. కాలనీలో విష జ్వరాలు ప్రబలుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేపట్టలేదని హెల్త్ సెంటర్ వైద్యులు సరియైన వైద్య సేవలు అందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి వైద్యం చేయించుకోవడానికి స్తోమత లేక అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి కాలనీవాసులకు వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

**పారిశుద్ధ్య లోపించడం వల్లే జ్వరాలు ప్రబలుతున్నాయి. స్వామి దాసు.... ఎస్సీ కాలనీ పెద్దకంబలూరు.**



గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం లోపించడం వల్లే విష జ్వరాలు ప్రబలుతున్నాయి. గ్రామంలో ఉన్న హెల్త్ సెంటర్లో సరైన వైద్యం అందకపోవడంతో వైద్యం కోసం పట్టణాలకు వెళ్తున్నారు. కాలనీలో ఉన్న గుంతలో మురికి నీరు చేరి దోమలు ఎక్కువవుతున్నాయి. వీటి కారణంగానే జ్వరాలు ఎక్కువవుతున్నాయి. ఈ సమస్యపై ప్రజావేదికలో అధికారులకు ఫిర్యాదు చేశాను. ఇంతవరకు అధికారులు సమస్యను పరిష్కరించలేదు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గ్రామములో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.

**జ్వరంతో మంచాన పడ్డ. జ్వర బాధితుడు బాబు.**



గత నాలుగు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాను. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. పనికి పోతే తప్ప కుటుంబం గడవదు. జ్వరం తగ్గడానికి కూలి చేసుకున్న డబ్బులతో గ్రామంలో వైద్యం అందకపోవడంతో పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నాను. అధికారులు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలి.

# అందరికీ ఇల్లు పథకంలో అర్హులైన పేదలకు పట్టాల పంపిణీకి సర్వే

## కల్లూరు మండలం, బస్తిపాడు:



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అందరికీ ఇల్లు' పథకం కింద ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా, కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలోని 2.00 సెంట్ల స్థలంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేసేందుకు అధికారులు సర్వే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ., తహసీల్దార్, మండల సర్వేయర్, ఆర్.ఐ మరియు ఇతర రెవెన్యూ అధికారులు బస్తిపాడు గ్రామాన్ని సందర్శించారు. సర్వే బ ృందం గ్రామంలోని లేఔట్‌ను క్షుణ?ంగా పరిశీలించింది. అర్హులైన పేదలందరికీ త్వరితగతిన ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా, బస్తిపాడు గ్రామ ప్రజలు, నాయకులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు ద ృష్టికి తీసుకువచ్చారు. ఇంటి పట్టాలు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు లభించేలా చూస్తామని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** నిజాం నవాబుకి,అయన తోత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇళ్ళునే కార్యాలయంగా మార్చి భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెలుగువను పోరాట సూర్తేని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి సుభాష్ కాలనీ లోని బస్ స్టాండ్ సెంటర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులార్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యచరణ ప్రణాళిక ముగింపు



**బోడుప్పల్** మన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యచరణ ప్రణాళిక ముగింపు సందర్భంగా బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పార్కుల ఓపెనింగులు ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పురపాలక శాఖ వారు ఈ పార్కులు ప్రారంభించారు హేమా నగర్ కాలనీ పదవ వార్డ్ లో ఒక పార్కు.. రాజశేఖర్ కాలనీ 21 వార్డులో ఒక పార్క్.. మణికంఠ నగర్ 17వ వార్డులో ఒక పార్కు.. ఆర్ఎన్ఎస్ లో ఒక పార్కు.. అలాగే లక్ష్మీ నగర్ పార్కు లైటింగ్ సమకూర్చినారు ఈ యొక్క పార్కుల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి, హాజరైనారు అలాగే మేడ్చల్ జిల్లా ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్ , గందె విశ్వేశ్వర గుప్తా, పాల్గొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచన చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టినారు అందరూ ఈ పార్కులలో ఉదయం సాయంకాలం వాకింగ్ చేసుకోవడానికి వ్యాయామం చేసుకోవడానికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు అలాగే పిల్లలు ఆటలాడుకోవడానికి అన్ని వసతులు కల్పించారు అందరి ఆరోగ్యమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని చింతల నిర్మల రెడ్డి అన్నారు.

## సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధ్యం...

### -డెవలప్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ



**బొబ్బిలి, సెప్టెంబర్10: పల్లె వెలుగు** పంటల సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోయి, మానవ , జంతు వాలికి ముప్పు కలిగి పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ జి.రామకృష? పేర్కొన్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామంలో బుధవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ - 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్,అవనీ న్యూట్రిసోల్ అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభాప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతాయని వినూత్న కాగ్రో టెక్ ఎల్.ఎల్. పి డెవలప్మెంట్ ఆఫీసర్ రామకృష? వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ..





**ఐలమ్మ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ కులఘణన : నీలం మధు ముదిరాజ్..**

**చిట్కూల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...**

**పటాన్ చెరువు సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు, నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కూల్ లో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.ఐడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె స్పూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ సూర్తేని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కూల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ హక్కులు,ఉద్యోగ అవకాశాల కోసమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గాను తెలంగాణ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, సత్తయ్య, బాబు, కిషోర్, రజక సోదరులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఆంజనేయులు, అశోక్, లింగం, లక్ష్మణ్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## తూ తూ మంత్రంగా గుంతలు పూడ్చిన అధికారులు..

### తక్షణమే రోడ్ల మరమ్మత్తు లను నాణ్యత తో చేపట్టాలి..

### సిపిఐ, ఏఐఎస్ఎఫ్, డిహెచ్ పిఎస్, రైతు సంఘాలు....



**కోసిగి, సెప్టెంబర్ - 10 (పల్లెవెలుగు):** బుధవారం సిపిఐ, ఏఐఎస్ఎఫ్, డిహెచ్ పిఎస్, రైతు సంఘల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండలం కార్యదర్శి ఎం.గోపాల్ ఏఐఎస్ఎఫ్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ రైతు సంఘం మండల అధ్యక్షుడు తాయన్న డిహెచ్ పిఎస్ జిల్లా నాయకులు ఓంకార్ స్వామి మాట్లాడుతూ కోసిగి ప్రధాన రోడ్ల నిర్మాణ మరమ్మత్తుల కోసం మంజూరైన నిధులను రోడ్లను మరమ్మత్తులు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు గుంతలను పూడ్చుడానికి అంబేద్కర్ సర్కిల్ ఆవరణంలో ఉన్న ప్రజలతో దుకాణదారులతో విరాళాల సేకరణ చేపట్టడంతో అదే రోజు అధికారుల అప్రమత్తమై సాయంత్రం కళ్ళ తూతూ మంత్రంగా నాణ్యత చేపట్టకుండా రెండు రోజుల్లోనే వర్షానికి కొట్టుకుపోయేలా కంకర మట్టిని తీసుకొని వచ్చి గుంతలు పూడ్చారని మండిపడ్డారు కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి,పంచాయితీ, అధికారులకు ప్రజల,పట్ల, విద్యార్థులు,రైతులు,వాహనదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని అన్నారు నాణ్యత లేని రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు కొరకు, వచ్చిన నిధులతో కోసిగి మండలం గ్రామాలలో పాడైపోయి గుంతల మయంగా మారిన రహదారులను అధికారులు ప్రత్యేక చొరవ చూపి నిర్మాణంలో నాణ్యత పాటించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను వాహనదారులను మమేకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రైతు సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు, సిద్దు,నరసింహులు,చార్లెస్,తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎస్ సి సి డబ్ల్యూ యు ఐఎఫ్టియు కార్మిక వర్గం



**మంచిర్యాల జిల్లా బ్యూరో 10 సెప్టెంబర్ (పల్లె వెలుగు)** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు సౌకర్యాల కొరకు కొత్తగూడెంలో ఉన్న సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం రేపు జరగబోతుందని శ్రీరాంపూర్ నుండి కాంట్రాక్ట్ కార్మికులు ఈరోజు కొత్తగూడెం బయలుదేరారని . పేర్కొన్నారుఈ ఈ సందర్భంగా డి. బ్రహ్మానందం ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్పిసి కమిటీ వేతనాలను అమలు చేయాలి, సింగరేణి యాజమాన్యం ప్రకటించబోయే లాభాల్లో కాంటాక్ట్ కార్మికులకు 15 శాతం వాటాను చెల్లించాలని హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణి యాజమాన్యం అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలి అన్నారు. సింగరేణి సులభ్ కార్మికులకు ఈఎస్ఐ - ఈపీఎఫ్ బోనస్ అమలు చేయాలన్నారు. అలాగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎం పిఎఫ్ వివరాలను ఆన్లైన్ చేసి బుక్స్ ఇవ్వాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కొరకు ఈనెల 11న కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ముట్టడించబోతున్నామనీ తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ డివిజన్ నాయకులు యాదగిరి, శేఖర్, శంకర్, సుధాకర్, కొమురయ్య, లక్ష్మణ్, రాజేందర్,ఓడేల్, రమేశ్, ఈశ్వర్, శ్రీనివాస్, జ్యోతి,లక్ష్మి, సుగుణ, దివ్య,రమ తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఆర్డీసీ డైరెక్టర్గా సాధనకారి రంతు జనసేన నాయకుల ఘన స్వాగతం



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) బోర్డు డైరెక్టర్గా నియమితులైన న సాధనకారి రంతు గారికి పోరుమామిళ్ల జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధనకారి రంతు నియామకం ప్రాంతానికి గర్వకారణమని, ఆయన పదవిలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ కోటపాటి వెంకటేష్, మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నగరి రమణయ్య, రామాయణపు మోహన్, మైనార్టీ నాయకులు షేక్ ఇమ్రాన్, బొల్లు వెంకట సుబ్బయ్య, పాత కడప సిద్దయ్య పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం..






**భావి తరాల కోసం కలిసి నడుద్దాం..**
**రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..**
**స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి...**
**ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..**
**మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..**
**మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..**
**డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి : నీలం మధు ముదిరాజ్..**
**ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్ బహిరంగ సభ...**
**వేలాదిగా హాజరైన జనం..**
**భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..**

**కరీంనగర్ సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివ ృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు టి ఎం పి ఎస్ పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిగడ్డైన కరీంనగర్ లో టిఎంపిఎస్ వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేపా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్,టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిస రమేష్ ముదిరాజ్,మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి,అట్టెం రమేష్,అశోక్, సోషల్ మీడియా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్,బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..



## ఆత్య - పాత్య పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



**పాణ్యం, సెప్టెంబర్ 10, పల్లె వెలుగు:** మండల కేంద్రంలోని విజయానికేతన్ పాఠశాల విద్యార్థులు ఆత్య పాత్య పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు.మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జట్టు జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించి ఆటలలో తమ పాఠశాల విద్యార్థులు ముందు ఉండే విధంగా చేసిన వ్యాయామ ఉపాధ్యాయ బ ృందాన్ని ఆయన అభినందించారు. చదువుతోపాటు ఆటలు కూడా విద్యార్థి జీవితంలో భాగం కావాలని ఆటపాటల ద్వారా శారీరక పెరుగుదలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని విజయకుమార్ రెడ్డి అన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకం :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి సూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహానీయులను గౌరవించని చరిత్ర కాంగ్రెస్‌దే...



**- మంథనిలో మహనీయులన కనబడకుండా చేసింది ఎమ్మెల్యే కుటుంబమే**
**- సమాజం కోసం ఏమి చేయని వాళ్ల నాయన విగ్రహాలకు మొక్కుమంటుండ్లు**
**- చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎందుకు ముట్టుకోరో ఎమ్మెల్యే జవాబు చెప్పాలే**
**- మహనీయుల చరిత్ర తెలిసిన రోజు మీ కుర్చీలు కదిలిపోక తప్పదు**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** దేశంలో రాష్ట్రంలో మహనీయులను గౌరవించని, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయని పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంథనిలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం పట్టుకుని రాష్ట్రం సాధించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయులను వెలికితీస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామనిచెప్పి కనీసం విగ్రహాన్నిశుభ్రం చేయలేదన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు మహనీయులపై ఎలాంటి భావన ఉందో అర్థం అవుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో మహనీయులను కనబడనీయకుండా చేసింది ఎమ్మెల్యే కుటుంబమేనని ఆయన అన్నారు. మహనీయుల గురించి వాళ్ల వెంట ఉండేవాళ్లకు అర్థం కాకపోయినా ఈ సమాజానికి అర్థం అవుతుందని తపన పడుతున్నామని అన్నారు. ఈనాడు సోషల్ మీడియా, యూట్యూబ్‌లతో మహనీయుల చరిత్రను దాచిపెట్టాలన్నా దాగే పరిస్థితులు లేవని, సామాన్యులకు అర్థం అవుతుందన్నారు. మహనీయుల చరిత్ర తెలిసిన రోజు మీ కుర్చీలు కదలక తప్పదని ఆయన హెచ్చరించారు. జైపాల్‌రెడ్డిలాంటి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్న ముఖ్యమంత్రికి చాకలి ఐలమ్మలాంటి పోరాటయోధురాలు విగ్రహాలు ఎందుకు పెట్టడం లేదని, మంథనిలో మంథని ఎమ్మెల్యేకు చూడబుద్దికావడం లేదా అని ప్రశ్నించారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముట్టుకోరు...పూలు వేయరు అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకోవడం లేదని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఈ కులాలను వాడుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ సమాజానికి ఏం చేయని మీ నాయన విగ్రహాన్ని పూజించాలని, మొక్కాలని చెప్తున్నారని, ఇంటింటికో విగ్రహం పెట్టుకున్న వాళ్లకు పదవులు ఇస్తామనడం ఏం నీతి అని ప్రశ్నించారు. మహనీయుల వర్ధంతి జయంతులను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొప్ప నిర్వహించడంతో పాటు వారి చరిత్రను చాటి చెప్తామని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.



# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి.



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్ ప్రహ్లాద యాక్సిడెంట్లో అకాల మరణం చెందినందుకు 500000/రూపాయల చెక్కు జనసేన పార్టీ తరపున అందజేసిన మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి లక్ష్మన్న.



**పల్లె వెలుగు కోసిగి:** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోల్మన్ పేట గ్రామ నివాసైన జనసేన పార్టీ కార్యకర్త గిరయ్య గారి ప్రహల్లాద వయసు 35 సంవత్సరములు ఈయన యాక్సిడెంట్లో అకాల మరణం చెందినారు.కీర్తిశేషులు గిరయ్య ప్రహ్లాద్ జనసేన పార్టీలో 500 రూపాయలు కట్టి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కె.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ టీం మంగళగిరి నుంచి బుధవారం కోల్మన్ పేట కు వచ్చి కీర్తిశేషులు గిరయ్య గారి ప్రహ్లాద భార్య శ్రావణి కి 500000/(ఐదు లక్షలు ) లక్షల రూపాయల చెక్కు మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న గారి చేతుల మీదుగా చెక్కు అందజేశారు. జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు సి.వీరారెడ్డి మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీ లక్ష్మన్న గారితో పాటు శ్రీమతి శ్రావణికి 5 లక్షల రూపాయల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ గారి ప్రెసిడెంట్ గారి టీం తో పాటు ఎన్డీఏ కూటమి తరపున టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జ్ఞానేష్ గారు,కోసిగి నరసింహులు, కోసిగి అంజి,కోల్ మాన్ పేట పేట నాగరాజు మరియు జనసేన పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ కులస్తుల వినతి సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు )** పోరుమామిళ్ల మండలానికి చెందిన నాయిబ్రాహ్మణ కులస్తులు ఏకముగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మా పూర్వీకుల కాలం నుండి క్షవరం వృత్తిని నమ్ముకుని దాదాపు 55 షాపులను నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నాము. అదనంగా వాయిద్య సేవలు, శుభకార్యాలలో మంగళి విధులు నిర్వహిస్తున్నాము. అయితే ఇటీవల రంగసముద్రం పంచాయతీ పరిధిలో హెచ్. డి ఎఫ్. సి బ్యాంక్ పక్కన అగ్రకులస్తులు సెలూన్ షాప్ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది మా జీవనాధారాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి అనుమతి ఇవ్వకుండా మా వృత్తి రక్షణకు సహకరించగలరు" అని వివరించారు. వారి వినతిని శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ "మీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాను. మీ జీవనోపాధికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

## బద్వేలు మార్కెట్ యార్డు చైర్మన్ కుటుంబానికి పోరుమామిళ్ల జనసేన శుభాకాంక్షలు



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 10 పల్లె వెలుగు** బద్వేలు మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితులైన నారిశెట్టి నాగేంద్ర గారి సతీమణి నారిశెట్టి సుప్రజ గారిని పోరుమామిళ్ల జనసేన పార్టీ నాయకులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, "బద్వేలు ప్రాంత అభివృద్ధి కోసం కొత్త చైర్మన్ నాయకత్వంలో మంచి మార్పులు చోటుచేసుకుంటాయని విశ్వసిస్తున్నాం. పోరుమామిళ్ల జనసేన తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు అందిస్తాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యుడు కోటపాటి వెంకటేష్, మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నగరి రమణయ్య, మైనార్టీ నాయకుడు షేక్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి రజక సంఘం నాయకులు,,,,,

### చాకలి వీరేష్ చాకలి కృష్ణ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10** ఎమ్మిగనూరు లోనే రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు చాకలి వీరేష్,కృష? మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధీరా వనిత అని తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనిన మహిళ అని వారు కొనియాడారు అప్పటి పాలకుల అరాచకాన్ని అణచివేసి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విముక్తి కలిగించిన మహిళా అనే వారు కొనియాడారు చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కాజా వాల్మీకి సంఘం నాయకులు మంజునాథ్ నరసన్న రజక సంఘం నాయకులు పూలచింత ఊరుకుంద ఆంజనేయులు రామాంజనేయ రామాంజనేయులు బొట్టు శీను పాల్గొన్నారు

## జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

### - జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి విశ్వమోహన్ రెడ్డి

**ఏలూరుచీఫ్ బ్యూరో, సెప్టెంబర్, 10 :** జిల్లా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల నిరోధక విజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ లో సభ్యుల నియామకం కొరకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన 5గురు సభ్యులు, ఓసి. మరియు వెనుకబడిన కులాలకు చెందిన ముగ్గురు సభ్యులు నియామకానికి దరఖాస్తులు కోరుతున్నామని, ధరఖాస్తుధారులు ఏలూరు జిల్లా వాసులై ఉండాలని, ధరఖాస్తు ధారులు తమ వివరములతో పాటు సామాజిక కార్యకర్తలుగా వారి అనుభవంతో పాటు వారు సాధించిన విజయాలు మరియు ప్రగతి వివరములతో వారి బయోడేటా ను నిర్దేశించిన ప్రోఫార్మ లో దరఖాస్తును సమర్పించాలన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా ఎస్సి సంక్షేమం మరియు సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ, అమీనాపేట, ఏలూరు వారి కార్యాలయమునకు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పంపాలని విశ్వమోహన్ రెడ్డి తెలియజేసారు.

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

### గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన,సౌకర్యాలు,మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం,బోధన విధానాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరి నిర్మాణం, డ్యుయల్ డెస్కులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని,క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచు గదులను పరిశీలించారు. వంట సామాన్లు భద్రపరచుకు ఇనుప కేజ్ ఏర్పాటు చేయడం బావుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి,తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ భాస్కర్,ఎస్ ఓ స్వప్నా రెడ్డి, కార్యదర్శి చంద్రగిరి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** చాకలి (చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు నస్పూర్ మున్సిపాలిటీలోని రజక సంఘం కార్యాలయం స్థలంలో మండల అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, కార్యదర్శి పుట్టపాక తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు రాగళ్ల రాజయ్య, నగునూరు సారయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటికే 18 రాష్ట్రాలలో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులను ఎస్సి జాబితాలో ఉన్నారని, కావున తెలంగాణలోని రజకులని ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ చేసుకున్న రజక సొసైటీలకి, ఒకదానికి రూ. 30 లక్షల చొప్పున సబ్సిడీ రుణాలు ఖాతాల్లో జమ చేయాలన్నారు. 55 సంవత్సరాల నిండిన రజకులకు రూ. 4000 పెన్షన్ మంజూరు చేయాలని, రాష్ట్రంలోని రజకుల జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల, జిల్లా కేంద్రాలలో రజక సంక్షేమ భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. రజక ఫెడరేషన్ కు పాలకమండలి ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆయా సందరాల్లో రజకుల పై జరుగుతున్న దాడులను అరికట్టుటకు, సాంఘిక భద్రతా చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే ఉన్నటువంటి రజక వృత్తి దారుల దోబీగాట్లను పరిరక్షించి, మౌలిక వసతులు కల్పించాలి. ప్రస్తుతం కొనసాగిస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ని 500 యూనిట్లకి పెంచాలని కోరారు. ట్యాంక్ బండ్ పై వీరవనిత ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జనగామ జిల్లాకి ఐయిలమ్మ పేరు పెట్టాలని అన్నారు. విద్యా,వైద్యం,ఉపాధి,బడ్జెట్ కేటాయింపులు,స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు, రజకులకు తగువిధంగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలో రజక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నేదునూరు మహేష్, మండల ఉపాధ్యక్షులు కొండపాక శ్రీనివాస్ నస్పూర్ కాలనీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, బూసరాజు నాగేందర్, పాయురాల వెంకటేష్, నగునూరి అనిల్ రజక కుల బంధువులు పాల్గొన్నారు.

## ఆర్ సీఎం ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయ పోస్టులలో భర్తీలో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

### పిడియస్ యు, ఏఐఎస్ బి,పియస్ యు

**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 10 పల్లె వెలుగు** కడప జిల్లా ఆర్ సిఎం డయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాల పై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణకు ఆదేశించాలన్నారు. బుధవారం నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంకన్న, సుబ్బరాయుడు, జయవర్ధన్ లు మాట్లాడుతూ.. 2023 24 విద్యాసంస్థలో ఆర్ సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా అర్జిస్తున్నారన్న విషయం పై అనేకసార్లు విద్యార్థి, యువజన, ప్రజా రాజకీయ కుల సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్జెడి, డిఇఓ,ట్రెజరీ అధికారులకు విన్నవించిన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని పోస్టులు భర్తీ చేయడం జరిగింది. పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు మీనాక్షి, అనురాధ, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డితో పాటు ప్రధాన సూత్రధారి పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్సిఎం స్కూల్స్ యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యాశాఖ అధికారులు విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం డయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న ఆర్ సిఎం




కొనసాగుతున్నజాన్ చేటురి,సురేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీంద్రబాబు,లెక్చరర్ బాలరాజు,తలారి బాలరాజు పాత్ర కూడా ఉందని జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధితులను సస్పెండ్ చేసి వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ యు జిల్లా కన్వీనర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## సంతలో పశువులను అమ్మినట్లుగా ఆర్,సి,యం ఎయిడెడ్ పోస్టులను అమ్ముకున్న డీజీఎం జాన్సన్ చేట్టూరి పై చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎన్ రాజా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ( పి ఎస్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు కొడవటికంటి నాగరాజు లు డిమాండ్



**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 10 పల్లె వెలుగు** కడప నగరంలోని ప్రకాష్ నగర్ నందు గల ఎస్సీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్,యన్ రాజా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలలో ప్రభుత్వ ఉత్తర్వులను, విద్యాశాఖ వారి ఉత్తర్వులను మరియు హైకోర్టు ఉత్తర్వులను పెద్ద ఎత్తున ఉల్లంఘించి ఆర్,సి,యం మేనేజ్మెంట్ వారు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను దళారులుగా నియమించుకొని ఒక్కొక్క పోస్టును 25 నుండి దాదాపు 40 లక్షలకు అమ్ముకున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నిరుద్యోగ అభ్యర్థులైన వారి దగ్గర నుండి సుమారు 6 కోట్ల రూపాయల వరకు వసూలు చేసుకుని లక్షల రూపాయలు జిల్లా విద్యాశాఖ అధికారుల వారికి వారి కార్యాలయ సిబ్బందికి, గతంలో పనిచేసిన డీఈవోలు అనురాధ మరియు మీనాక్షి డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి మరియు ఆర్జెడి, ఏడి మునీర్ ఖాన్ లు ఆర్.సి.యం యాజమాన్యంపై విచారణ జరిపి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అంతేకాకుండా రోస్టర్ పాయింట్ లో బీసీ-సీ అభ్యర్థులు దొరకనప్పుడు ఈ ఉద్యోగాల కొరకే మతమార్పిడులు ప్రోత్సహించి ఇద్దరికి ఉద్యోగాల అవకాశాలు కల్పించిన విషయాన్ని కూడా మీ ముందు ఉంచుతున్నామని అత్యంత ప్రధానమైన విషయం ఏమనగా ఈ జిల్లా విద్యాశాఖ అధికారులు కానీ ఆర్జెడి కానీ సెలెక్ట్ అయినటువంటి అభ్యర్థికి ఏ పాఠశాలలో కేటాయించకుండా కేవలం వారి ఉత్తర్వులలో రోస్టర్ పాయింట్లు వారు పేర్లు మాత్రమే ప్రచురిసించి ఉత్తర్వులు మేనేజ్మెంట్ వారికి అందించడం జరిగినదని ఇదే అదునుగా అవకాశం గా తీసుకొని మేనేజ్మెంట్ వారు వారి చేతివాటం ప్రదర్శించి వారికి అనుకూలమైనటువంటి వ్యక్తులకు అనుకూలమైన పాఠశాలను కేటాయిస్తూ తప్పుదోవ పట్టిస్తూ సొంత ఆర్డర్లను తయారు చేసుకొని ఈ సొంత ఆర్డర్ల మీద కొంతమంది ఎంఈఓ లు మరియు హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయ సర్వీస్ కమిషన్ ఓపెన్ చేసి ఆ రిజిస్టర్ ప్రకారం కూడా పొజిషన్ ఐడీలను క్రియేట్ చేసి తద్వారా సబ్ ట్రెజరీల ద్వారా జీతాలు పొందుతున్నారంటే ఎంత అవినీతి జరిగింది ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా పోరామిళ్ళ మండలం అక్కల్ రెడ్డి పల్లి గ్రామానికి నూతన ఉత్తర్వులు పొందుండగా అక్కడ విద్యార్థులు లేని కారణంగా పాఠశాలలు మూసి వేయడం జరిగినది కానీ ఆ పాఠశాలకు నూతన ఉపాధ్యాయ పోస్టులు కేటాయించి ఎక్కడో ఉన్న అన్నమయ్య జిల్లా రామాపురం మండలం ఆర్,సి,యం స్కూల్ నందు జీతభత్యాలు చెల్లిస్తూ తప్పుడు దారిలో జీతాలు పొందుతూ ఇలాంటి మరెన్నో దారుణాలు ఆర్,సి.యం యాజమాన్యం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యాశాఖ సెక్రటరీ గారు వెంటనే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాబోయే కాలాలలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎదురు బాబు జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు రెవల్యూషనరీ యువజన సంఘం కడప జిల్లా అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్ మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం ప్రజ సమస్యలు చర్చించాలి




**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 10 (పల్లె వెలుగు)** ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ గారు కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యి ప్రజా సమస్యల మీద చర్చించాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం. కమీషనర్ గారు మీ రాక కోసం ఎదురుచూస్తూన్నాం : ప్రజా సమస్యలపైన చర్చిద్దాం రండి సార్... మునిసిపల్ కమీషనర్ గారికి నమస్కారములతో మీకు తెలియచేయడం ఏమనగా, మునిసిపల్ చైర్ పర్సన్ గారు, వైస్ ఛైర్మెన్లు మరియు వై.యస్.ఆర్.సి.పి కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్, అందరు నిన్నటి మధ్యాహ్నం నుండి కౌన్సిల్ సమావేశం భవనము నందు ప్రొద్దుటూరు ప్రజల అవసరాల నిమిత్తం కౌన్సిల్ సభ సజావుగా జరపాలని మీ కోసం నిరీక్షిస్తున్నాం మీరు తక్షణమే స్పందించి సభకు హాజరై సమావేశన్ని కొనసాగించి అజెండా లోని అంశాలపై చర్చించాలని కోరుకుంటున్నాను

## ఏఐటీయూసీలో చేరిన సిఐటీయు అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్ళు

**వేంపల్లి సెప్టెంబర్ 10** వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సీఐటీయూలో పనిచేసిన అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు బుధవారం వేంపల్లిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్ మంజుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా స్థానిక ప్రాజెక్టు యూనియన్ నాయకురాళ్ళు శాంతకుమారి ప్రభావతి సరస్వతి శైలజ లక్ష్మీదేవి నాగేశ్వరి రమణమ్మ సమక్షంలో ఏఐటీయూసీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పైన నిరంతరం పోరాడుతూ తమ హక్కులకోసం ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పైన నిరంతరం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి యూనియన్ లోకి చేరుతున్నారని తమ హక్కులకోసం ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో లేనిపోని యాప్ లపైన, అధికారులు,రాజకీయ నాయకుల వేధింపుల పైన అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యమని ఆమె అన్నారు. వంద సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నది ఏఐటీయూసీ అని కార్మిక హక్కుల సాధనే ధ్యేయంగా పని చేస్తుందని, కనీస వేతనాలు ఇవ్వాలని హక్కుల కోసం పోరాటాలు చేస్తూ మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతుందని, కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లు విభజించి ప్రభుత్వరంగ సంస్థలను గంపగుత్తగా అమ్ముతుందని ఆరోపించారు. చక్రాయపేట మండలం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షురాలు కే శాంతకుమ?



# బస్సు బోల్తా జరిగిన కమలాపురం విజ్ఞాన్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి.

**ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేకుండా, మద్యంమత్తు లో బస్సు నడిపిన డ్రైవర్... యాజమాన్యం పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...**

**ఆర్ ఎస్ ఎఫ్ డిమాండ్**

**కమలాపురం సెప్టెంబర్ 10 పల్లె వెలుగు** కమలాపురం తప్పేట్ల రైల్వే బ్రిడ్జ్ వద్ద విజ్ఞాన్ స్కూల్ బస్సు బోల్తాకు కారణం బస్సు కు ఫిట్నెస్ లేకపోవడం, డ్రైవర్ మద్యం మత్తువలన జరిగిందని, ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన స్కూల్ గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం కమలాపురం విజ్ఞాన్ స్కూల్ బస్సు రైల్వే బ్రిడ్జ్ వద్ద బోల్తా పడింది, దీనిలో 45 మంది పిల్లలు గాయపడ్డారు. కానీ ఈ ప్రమాదంలో మొత్తం బస్సు రోడ్డు మార్గం దాటుకొని బ్రిడ్జ్ కల్వర్టు పైకి దూసుకుపోయి రైల్వే ట్రాక్ మీదకు పడేంతగా వేలాదిందంటే డ్రైవర్ నిర్లక్ష్యం ఏమాత్రం ఉందొ ఆలోచించాలని, డ్రైవర్ మద్యం తాగి ఉండడం, ఫిట్నెస్ లేకపోవడం వలనే జరిగిందని తెలిపారు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ఆటోలు, ఫిట్నెస్ లేని బస్సులలో యాజమాన్యం ఇష్టారాజ్యంగా పశువుల లాగా బస్సు పరిమితికి మించి ఎక్కించడం కారణంగానే ఈ ఘటన జరిగిందనన్నారు. విజ్ఞాన్ స్కూల్ వ్యాపార దందా, గత ప్రభుత్వ అండదండలతో




విర్రవీగి ఆ పాఠశాల ల్యాండ్ కవర్షల్ చేయకుండా, ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా కూత వేటు దూరంలో ఉన్న రైల్వే మార్గం, ప్రధాన హైవే, పంట పొలాలలో పాఠశాల నడుపుతున్నారని, విద్యా వ్యాపార కేంద్రంగా మార్చి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని,తక్షణమే స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ గా ఆయన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ భవనానికి నిర్మాణానికి నిధులు ప్రకటించాలని

### బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్ దయాసాగర్ డిమాండ్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రామకృష? ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కోరింది. ఈ సందరరేగా బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ దయాసాగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఈ భవన నిర్మాణానికి స్థలం కేటాయించినప్పటికీ, పనులు ప్రారంభం కాకపోవడం పట్ల అసంత ృప్తి వ్యక్తం చేశారు.ఈ సందరరేగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ, “డా. బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందినవారు కాదు, ఆయన అందరివాడు. ఆయన ఆశయాలను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి” అని అన్నారు. స్థలం కేటాయింపుతో పాటు నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసి, పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ భవన నిర్మాణానికి నిదులు కేటాయించడానికి బిజెపి పార్టీ తరపున అన్ని దళిత సంఘాలతో కలసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రంలో 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ శిల్పి భాస్కర్ 19 వ వార్డు ఇన్చార్జ్ రామ్ చరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత గోపాల్ 29వ వార్డు ఇన్చార్జ్ ఆచారి 32 వార్డు ఇన్చార్జ్ బజారి 17వ వార్డ్ ఇంచార్జ్ మరియు రమేష్ మాజీ సర్పంచు రామన్న గౌడు , బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటీ నాయకుడు బైలుప్పల సుభాన్ , అబ్దుల్, డానియల్ , షబ్బీర్, మినల్గా మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ఎంపికైన గ్రామ పాలన అధికారులను బాధ్యతలు ఉత్తర్వులు జారీ :జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా ఎంపికైన గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పాలన అధికారులకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించి, గ్రామీణాభివ ృద్ధి దిశగా క ృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా 107 మంది జిపి ఓలు ఎంపిక కాగా 100 మంది కౌన్సిలింగ్ కు హాజరయ్యారని 12 మండలాల పరిధిలో క్లస్టర్ల వారిగా అభ్యర్థులు ఇచ్చిన ఐచ్ఛిక మేరకు ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి క్లస్టర్ కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ మురళీధర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. (టీ.వీ.యు.వి, జే.వి.ఎస్).



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక – టీ.వీ.యు.వి, జాతీయ విద్యార్థి సమైక్య – జే.వీ.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్లకార్డ్లతో నిరసన తెలిపారు.ఈ సందరరేగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లు విడుదల చేయాలని, సంవత్సరాల తరబడి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అమాయకులైనటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ పిల్లలు పేదరికంతో ఉండడం వల్ల స్కాలర్షిప్ పై ఆధారపడి చదువుకుంటున్నారని, వారికి సమయ కాలంలో స్కాలర్షిప్ పడకపోవడం వల్ల కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు చేస్తున్నాయని, స్కాలర్షిప్ పడలేదు కాబట్టి ఫీజులు కడితేనే మీ యొక్క సర్టిఫికెట్లు ఇస్తామని ఆంక్షలు పెట్టి విద్యార్థులను తీవ్ర ఇబ్బందుకు గురిచేస్తున్నాయని, అంతే కాకుండా రెక్కాడితే కానీ డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబీకులైనటువంటి విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ఎన్నిసార్లు మొరలు పెట్టుకున్న స్పందించకపోగా కనీసం విద్యార్థుల వంక చూడడం కూడా చూడడం లేదని అన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే రాష్ట్ర కమిటీలుగా విద్యార్థులను కలుపుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర వర ప్రసాద్, బచ్చలి నాగరాజు, తిరుపతి, తుల సింధుజ, దివ్య,సువర?, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబానికి టి.ఎస్.జే.యూ నేతల పరామర్శ.



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** సినియర్ జర్నలిస్ట్ ఆకుదారి సత్యనారాయణ కుమారుడు కీ.శే.ఆకుదారి సరోవరం శ్రాస్త్రి (సుబ్బు) ప్రథమ వర్ధంతి సందరరేగా బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యు జె ఐ) నేతలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జే యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శి మారాపెల్లి చంద్రమౌళి,జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- రూ.1475 లక్షలతో రేగొండ , కొత్తపల్లిగోరి మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే..**

**- వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన మహిళలు..**





**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు, గ్రామీణ ప్రాంత రోడ్లను అభివ ృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తోందని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం రేగొండ మరియు కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మొత్తం రూ.14 కోట్ల 75 లక్షలతో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్ పూర్ లో సుల్తాన్ పూర్ గ్రామం నుండి కొత్తపల్లి(వయా వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట)గ్రామం వరకు సీఆర్ఆర్ నిధులు రూ.450 లక్షలుంఐటీడీఏ నిధులు రూ.275 లక్షలతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు.రేగొండ మండలం భాగిర్దిపేట గ్రామంలో ఊరకుంట మత్తడి నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు రూ.30 లక్షలు, గూడెపల్లి గ్రామంలో గూడెపల్లి నుండి పొనగండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.160 లక్షలు, కొడవటంచ గ్రామంలో రూ.29 లక్షలతో కొత్తగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు రూ.4.95 లక్షలతో శంకుస్థాపన చేశారు. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మైదాకులపల్లి నుండి బుగులోనిజాతర వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.150 లక్షలు, సూరవాడ నుండి ఎరుకలివారికుంట వరకు వయా శ్మశానవాటిక రోడ్డు నిర్మాణ పనులు రూ.30 లక్షలు, సుల్తాన్ పూర్ తాటివనం నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.50 లక్షలు, కొత్తపల్లిగోరి లో కొమ్మాల చెరువు నుండి వాగు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలు, పప్పుల రవి పొలం నుండి రావుల బాపురావు పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, నిజాంపల్లి గ్రామంలో గూడ పైడి ఇంటి నుంచి ఓదెల అశోక్ పొలం వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.40 లక్షలు, చిన్నకోడెపాక లో బండి మల్లయ్య ఇంటి నుంచి మాటు వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.20 లక్షలతో అభివ ృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివ ృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివ ృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈరోజు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివ ృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివ ృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు.

**వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలి** వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శివమణి గ్రామైఖ్య మహిళలు తమ వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో మొత్తం 25 సంఘాలు 320 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గది లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు సభ్యులు తెలిపారు. కాగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భవనం మంజూరు ఇచ్చి శంకుస్థాపనకు మళ్ళీ వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తానని ఎమ్మెల్యే చెప్పారు.



## మహిళలు వ్యాపార విస్తరణకు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** మహిళలలో వ్యాపార సృజనాత్మకత,నైపుణ్యాభివ ృద్ధి,పారిశ్రామికతపై అవగాహన కల్పించడంతో పాటు,వ్యాపార విస్తరణకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ర్యాంప్, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార నైపుణ్య అవగహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం పెరగడం ద్వారా ఆర్థికాభివ ృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు.స్వయం సహాయక మహిళలు తయారు చేయు వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ అవకాశాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ర్యాంపు,బూటు కల్పిస్తున్న అవగహన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు.మహిళలకు వ్యాపార ప్రణాళికలు,డిజిటల్ మార్కెటింగ్,ఆర్థిక వనరుల వినియోగం,ప్రభుత్వ పథకాలపై అవగహన కల్పిస్తారని స్పష్టం చేశారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ర్యాంపు కార్యక్రమంలో ఎంపికైన వారికి రుణాలు తీసుకొని వ్యాపారల నిర్వహణకు అవకాశం కల్పిస్తారని తెలిపారు రుణాలు పొందుటట్లు ఏమైనా సమస్యలు ఉంటే ర్యాంపును సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలక ృష?, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, వీ హబ్ డైరెక్టర్ జావిద్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి**: జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్,మహిళా సంక్షేమ,డిపిఓ,డిఆర్డీఓ,టీడబ్ల్యూ ఐడిసిలతో అంగన్ వాడి,గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, భవనాల నిర్మాణం లోపాలు లేకుండా నాణ్యతతోపాటు వేగం కూడా పెంచాలని సూచించారు. పనుల పురోగతి వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో వేగం పెంచాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా క ృషి చేయాలని స్పష్టంచేశారు.పంబాపూర్ ప్రాథమిక మపాఠశాల అవరణలో అంగన్ వాడి భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరుగుదొడ్లు నిర్మాణంలో జాప్యం జరగడం పట్ల అసంత ృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడి, వైద్య, పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల క ృష?, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, టిజి డబ్ల్యూఐడిసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు

## ఉపాధ్యాయులకు శాలవ పూలమాలతో సన్మానం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 10( పల్లె వెలుగు ) :** విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు, విద్యార్థులను జీవితాల్లో వెలుగును నింపే ఉపాధ్యాయులు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయల దినోత్సవాని ప్రధానోపాధ్యాయురాలు డా, నసీం సుల్తానా అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందరరేగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు, ఉపాధ్యాయులు క్రొవ్వొత్తులాంటి వారని, తను కరుగుతూ విద్యార్థి జీవితాల్లో వెలుగును నింపే పవిత్రమైన వ ృత్తిలో కొనసాగుతు విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని సూచించారు,విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని. విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేశవులు, శేఖర్ వెంకటరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీదేవి, ప్రసూన, పూర?మా ఆదర్శరావు, చంద్రకళ నాగజ్యోతి, అనితా, శోభారాణి, బాలక్రిష?, లావణ్య, హాక్రిష? విద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర....



**భూపాలపల్లి సెప్టెంబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కుందూరు పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శెట్టి మధు ప్రమాదవశాత్తు చనిపోగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇంటికి చేరుకొని శెట్టి మధు మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా సుమన్ తండ్రి బుచ్చి రాములు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మోతె కరుణాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సన్ లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు తోట మానస-శ్రీనివాస్, పెంచాల రవీందర్, చింటూ హాఫిజ్ వాజిత్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు కేంద్ర ప్రభుత్వంపై మా పోరాటం ఆగదు

## కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 10( పల్లె వెలుగు ) :**
42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలి, 50శాతం పరిమితిని ఎత్తివేయాలి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోలేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్ధమవుతోంది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశమై ఏర్పాటు చేయాలి బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలి.చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు,బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు,కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదు. రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు.. ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు.. బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టాడు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్థారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే . ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నను.. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

# గ్రామపంచాయతీల అభివ ృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

## రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 10( పల్లె వెలుగు ) :** గ్రామపంచాయతీల అభివ ృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%వాచీ% రెడ్డి) అన్నారు.జాతీయ గ్రామీణాభివ ృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్.కె రావ్ ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్ తో ఏర్పాటు చేసిన కానారేన్స్ లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను,వినోదపు పన్ను,వారాంతపు సంత,వ ృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివ ృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీల అభివ ృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు.తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివ ృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,అన్నా దొరై,అజిత్ కుమార్,ఆశాలత,ఉపేందర్ మరియు శ్రీనగర్,జమ్మూకాశ్మీర్, జార?ండ్,ఉత్తరప్రదేశ్, తమిళనాడు,చత్తీస్గఢ్ వివిధ రాష్ట్రాల కన్సల్టెంట్లు పాల్గోన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లా సేవ పక్షం కార్యశాల సమీక్ష సమావేశం.

## సేవా పక్షం 2025 కార్యశాలలో పాల్గొన్న మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు



భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారి అధ్యక్షతన నిర్వహించిన సేవా పక్షం 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు గారు

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 వ తేదీ రోజు న భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పుట్టిన రోజు సందరరేగా అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్షం నిర్వహిస్తున్నట్టు తెలిపారు,నరేంద్ర మోదీ గారి 75 వ పుట్టిన రోజు సందరరేగా అన్ని మండల, మున్సిపల్ లో 75 యూనిట్ల కి తగ్గకుండా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు,బి18వ తేదీ ఆత్మనిరరే భారత్, వికసిత్ భారత్ అంశాలపై,మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్ర లేఖనం,శక్తికేంద్రం,మండల కేంద్రంలోబి ముఖ్యమైన, స్వఛభారత్ 21వ తేదీన నమో మారథాన్,యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించాలి 25వ తేదీన (1) ప్రవాస్- బూత్ స్థాయిలో మొక్కలు నాటడం,దీనదయాళ్ జీకి నివాళు లుబి అర్పించడం,జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన,ఖాదీ స్టాల్27వ తేదీన దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ, 28వ తేదీ రోజున విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) వ్యక్తులకు సన్మానం - హైదరాబాద్లోఅక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీజీకి నివాళులు లాల బహధూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ బిఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో....జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేందర్ గౌడ్, గోరేటి నరసింహ్మా, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ సుధాకర్ రెడ్డి, దుర్గాప్రసాద్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పోల్దర్ రాము,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజవర్ధన్ రెడ్డి, క ృష?, జిల్లా కార్యదర్శులు లీలబాయి, చంద్రకళ మరియు బల్మూరి జానకి గారు,రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు మల్లెకేడి లక్ష్మణ్,...జిల్లా కో కన్వీనర్స్ జెట్టి వెంకటేష్, నరేష్ చారి, జగదీశ్వర్ రెడ్డి అలాగే పలు మండలాల అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు,మోర్చ నాయకులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే జీఎస్టీ స్లాబ్ లను తగ్గించినా మోడీ సర్కార్..

## ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్..



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరోబీ సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** గత ఎనిమిది ఏళ్లుగా జీఎస్టీ పన్నుల పేరుతో పేద ప్రజల నడ్డి విరచి ఓటమి భయంతోనే మోడీ సర్కార్ జీఎస్టీ స్లాబులను తగ్గించిందని. ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఒకే దేశం .ఒకే పన్ను. నినాదంతో బిజెపి నేత ృత్వంలోని మోడీ ప్రభుత్వం 2017 జూలై 1 నుండి జీఎస్టీని అర్బటంగా ప్రవేశ పెట్టిందని అప్పటినుండి ప్రతిపక్షాలు ప్రజలు వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా పన్నుల మోతతో సామాన్య మధ్య తరగతి ప్రజలతో పాటు చిన్న మధ్య తరగతి వ్యాపారులు నష్టపోయారన్నారు. అమెరికా భారతదేశం పై 25% టారిప్ లను విధించడంతో పాటు రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అధానంగా 25% ఆపరాధ టారిప్ విధింపుతో 50 శాతానికి పెరిగి .టెక్స్ టైల్స్ .డైమండ్ మాన్యు ప్యాక్చరింగ్ లాంటి రంగాలపై తీవ్ర ప్రభావం పడిందని ఇప్పటికీ ఉద్యోగాలు కోల్పోయి విపరీతంగా పెరిగిన ఆర్థిక అసమానలతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కారణంగా మేల్కొన్న కేంద్ర సర్కార్ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జీఎస్టీ పన్నులను తగ్గించేందుకు పూనుకుందన్నారు ఎనిమిదేళ్లుగా పన్నుల పేరుతో ప్రజలను పీల్చి. పిప్పి చేసి ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ స్లాబులు తగ్గిస్తున్నట్లు బిజెపి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

# రాజ్యాధికారం కొరకు బహుజనులు ఏకం కావాలి.

## ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రొపెసర్ గాలి వినోద్ కుమార్ పిలుపు.

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరోబీ సెప్టెంబర్ 10, (పల్లె వెలుగు)** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (%ఞా×% బీమ్ రావు అంబేద్కర్) పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో గల యాదవ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ఇంచార్జీ డాక్టర్ మేజర్ చంద్రకాంత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రొపెసర్ గాలి వినోద్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రొపెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ.... ఈ దేశంలో రాష్ట్రంలో అత్యధికంగా మెజార్టీగా తొంబై శాతం జనాభా మనది ఓట్లు మనవి గెలిసే వాళ్ళు మాత్రం మూడు నుంచి ఐదు శాతం ఉన్న వాళ్ళు మందుకు విందుకు వంద రూపాయలకు ఆశ పడి ఐదు సంవత్సరాలు జీవితాలను తాకట్టు పెట్టీ మన భవిష్యత్ ను మనమే ఆగం చేసుకుంటున్నామని అన్నారుఅందుకే పార్టీ మనదే భవిష్యత్ మనదే అందరు కలిసి ప్రతి గ్రామ మండల నియోజకవర్గ పార్లమెంటరీ స్థాయిలో కమిటీలు వేయాలని కోరారు భవిష్యత్ మనదే అని అన్నారు రాష్ట్ర ఇంచార్జీ డాక్టర్ మేజర్ చంద్రకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ.... పార్టీ సభ్యత్వం చేయాలని భవిష్యత్ లో వారికి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా ప్రయత్నం పార్టీ పరంగా చూస్తున్నామని పార్టీ కార్యకర్తలకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాద్ లో లాట్ బుద్ధ బ్యాక్ త్వరలో ఏర్పాటు చేసి యువతి యువకులు ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. దేశంలో బిజెపి రైతులకు యూరియా ఎరువులు ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీ లు ఎనిమిది ఎమ్మెల్యే లు ఉన్న రైతులకు చేసింది ఏమి లేదని కనీసం పట్టించుకోవడం లేదని అలాంటి పార్టీకి ఓట్లు ఎలా వేస్తారని అన్నారు. ప్రతి సమస్యపై పార్టీ కార్యకర్తలు సమస్యల అన్నిటిని అధికారుల, ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కావడానికి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆర్ పి ఐ పార్టీ ముస్లిం మైనారిటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు యజాజ్ హుస్సేన్, బుద్ధిష్ట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ చింతోరే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ కాంబ్లే రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి సూర్యవంశీ విద్యాసాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ధర్మపాల్, పార్టీ జిల్లా అధ్యక్షులు గౌతమ్ సింగన్ కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ అరుణ్, మహిళ వింగ్ జిల్లా అధ్యక్షురాలు వైశాలి భాయి, ఏ సన్ కార్ ముస్లిం మైనారిటీ వింగ్ జిల్లా అధ్యక్షులు సెక్ మోహిన్ తదితరులు పాల్గొన్నారు.




# మిషన్ భగీరథ నీటి సరఫరా 3 రోజులు బంద్!




**వెల్దండ సెప్టెంబర్ 10 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మిషన్ భగీరథ పైపులైన్ల మరమ్మతుల కారణంగా మూడు రోజులపాటు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఈఈ మణిపాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం నుంచి సెప్టెంబర్ 13 వరకు కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని వెల్దండ మండలానికి తాగునీటి సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే గ్రామ కార్యదర్శులకు తెలియజేశామన్నారు. వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మరమతుల కారణంగా నేటి సరఫరా నిలిపి వేస్తున్నందున ప్రజలు సహకరించాలని కోరారు.

# చెర్కూరులోఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 10( పల్లె వెలుగు ) :** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి. నారాయణరెడ్డి నిధులనుంచి సీసీ రోడ్డు పనులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్క.రాజశేఖర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా రాజశేఖర్ మాట్లాడుతూ వర్షం పడి ఎప్పుడూ గుంతలు ఏర్పడే రోడ్డుతో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఎమ్మెల్యే గారి ద ృష్టికి తీసుకుపోగా వారు తక్షణమే స్పందించి సిసి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్రహ్మం, ఆలీ, చంద్రయ్య, వెంకటయ్య, కాటిక రామక ృష?, తిరుపతి రెడ్డి, అచ్చులయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో విద్య వ్యవస్థ నిర్వీర్యం






**- ప్రభుత్వం ఏజెన్సీ విద్యపైన దృష్టి పెట్టాలి.**

**- ములుగు జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదివాసి నాయకులు వినతి పత్రం అందచేత .**

**- ఆదివాసీ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం ఏజెన్సీ మండలాల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది అని, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు . వెంకటాపురం, వాజేడు మండలాల్లో విద్యార్థులు పదుల సంఖ్యలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం ఒక్కొక్కరే ఉన్నారు అని ఆయన అన్నారు..బుధవారం ఏఎన్ఎస్ బృందం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో విద్యా శాఖా అధికారి సిద్దార్థ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి 11 మంది విద్యార్థులకు ఒక ఉపాద్యాయుడు ఉండాలి. కానీ ముప్పై శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే ఉన్నాయి అని, డిఈఓ సిద్దార్థ రెడ్డి కి వివరించారు . ఏకోపాధ్యాయ పాఠశాలలు కేవలం కేర్ టేకింగ్ స్కూల్స్ వలే నడుస్తున్నాయి అని అన్నారు . విద్యా బోధనా సరిగా జరగడం జరగడం లేదన్నారు . పాఠశాలకు ఒకే ఉపాద్యాయుడు ఉండడం తో సమయం మొత్తం పిల్లలను కంట్రోల్ చేయడానికే సరిపోతున్నది అన్నారు . ప్రాథమిక ఉచిత నిరరేద విద్య గిరిజన విద్యార్థులకు అందడం లేదన్నారు . 317 ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన కొందరు ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించడం లేదు. జిల్లా కేంద్రాల నుండి వందల కిలోమీటర్ల దూరం నుండి ప్రతి రోజూ ప్రయాణం చేసి పాఠశాలకు వస్తున్నారు. ఆ ప్రయాణంలో అలసిపోయిన ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా బోధించలేక పోతున్నారు అని, అందువల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియజేసారు . విద్యా బోధనలో టి ఎల్ ఎం మెటీరియల్ ఉపయోగించడం లేదు. కుర్చీకి పరిమితమై పాఠాలు బోధిస్తూ ఉన్నారు.అని విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు . తమ బిడ్డల క్వాలిటీ చదువుల కోసం పేద గిరిజన బిడ్డల బ్రతుకులను కాలరాస్తూ ఉన్నారు అని వినతిపత్రం లో పేర్కొనట్టు తెలిపారు. ప్రతి నెల వేల రూపాయల జీతాలు,ఏజెన్సీ అలవెన్స్ లు తీసుకుంటూ జిల్లా కేంద్రాల నుండి, పట్టణ ప్రాంతాల నుండి ఆరోపించారు. .ఎక్కువ సమయం సెల్ ఫోన్ తోనే గడుపుతున్నారు అని అన్నారు . పాఠశాల సమయాన్ని వృధా చేస్తున్నారని,. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే గిరిజన విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు . చదవడం రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయలేక పోతున్నారు. ఐదో తరగతి విద్యార్థులు ఆంగ్లం చదవలేక పోతున్నారు అని పేర్కొన్నారు. వెంకటాపురం మండల పరిధిలో ఏకన్న గూడెం పాఠశాలలో (32), మొట్ల గూడెం12, బర్లగూడెం 27, శాంతి నగర్ 17, కోయబెస్తా గూడెం 13, యోగితానగర్17, ముత్తారం 37, వాజేడు మండలం లోని బిజినె పల్లి 17, మొరుమూరు 21, మొరుమూరు కాలని 22, అరుణాచలం పురం 20 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలల్లో ఎకోపాధ్యాయులు పని చేస్తున్నారని అన్నారు. సగానికి పైగా ఉపాధ్యాయులు లేక డిప్యూటీషన్ మీద ఎకోపాధ్యాయులను పెట్టి పాఠశాలలు నడపడం దురదృష్టకరం అన్నారు . ఏజెన్సీ ప్రాంతంలో నిరక్ష రాష్యత, బడి, ఈడు పిల్లల డ్రాపట్స్ బాలకార్మికులు అధికంగా అన్నారు అని, ఏజెన్సీ ప్రాంతంలో కావాల్సిన మేరకు ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉన్నదని వినతి పత్రంలో కోరారు. . ఏజెన్సీ లో నిరక్ష రాష్యత లేకుండా చేయాలనీ, పెనుగోలు కాలని గ్రామం లో ఇరవై మంది విద్యార్థులు ఉన్నారని ఒక పాఠశాల మంజూరు చేయాలనీ ఏఎన్ఎస్ అధినేత కొర్సా నర్సింహా మూర్తి విజ్ఞప్తి చేశారు. డీఈవో ని కలిసిన వారిలో పాయం అజయ్, ఉయిక మహేష్, బొగ్గుల నారాయణ, పాయం నర్సింహా రావు , శ్యామల రాంబాబు తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి క్యాంప్ ఆఫీసులో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం

**- తెలంగాణసాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ**

**- తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణికగా ఐలమ్మన**

**- చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందరరేగా పూల మాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లా కేంద్రములో మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందరరేగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట సూార్తికి నిదర్శనమని మంత్రి సీతక్క అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని ఆమెగుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్ మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం





**- మైదం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**- మహేష్ మృతికి కారకులైన వారిపైచర్యలుతీసుకున్నాం**

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుడి ఫోటో పెట్టుకొని జోలలు పట్టి పైసలు వసూలు చెయ్యడం సిగ్గు చేటు**

**- శవ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గా బిఆర్ఎస్ పార్టీ నిలిచింది**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు )

ములుగు మున్సిపాలిటీ లో శానిటేషన్ వర్కర్ గా పని చేస్తూ ఈ నెల 3న మైదం మహేష్ పురుగు ల మందు తాగి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ముగ్గురి పిల్లల మీద 4 లక్షల రూపాయల ఫిక్స్ డిపాజిట్ లను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క **ఈ సందరరేగా మాట్లాడుతూ** మైదం మహేష్ మృతిని తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదన్నారు మహేష్ మృతికి గల కారణాలు తెలుసుకొని మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగినదని కావాలని ప్రభుత్వం పై బురుద చల్లాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దందాలు చేసే నాయకులు జోలలు పట్టుకొని ఆదుకోవడం బాధాకరం అని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకుంటే మంచిది అని శవ రాజకీయాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మీరు చేస్తుంది మహేష్ మీద వారి కుటుంబం మీద ప్రేమ తో కాదని ఓట్ల కోసం నోట్లు వసూలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు అదే విధంగా ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన దూడపాక మహేందర్ ఇటీవలే మరణించగా వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు ములుగు మున్సిపాలిటీ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి.

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరల పున: సమీక్షించుకోవాలి.

## సామాజిక విశ్లేషకులు కుమార్ పాడ్య .



ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10( పల్లె వెలుగు ఉపాధ్యాయులు సర్వీస్ లో కొనసాగాలన్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పాసై ఉండాలని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు.ఐదు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు వారికి ఈ నిబంధనలు వర్తించవని కానీ ప్రమోషన్ కావాలంటే మాత్రం టెట్ పరీక్షల్లో ఉత్తీర?త సాధిస్తేనే ప్రమోషన్ వస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసం కాదని మేధావుల,విద్యావేత్తల అభిప్రాయం.గత మూడు దశాబ్దాల నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ అప్పుడు ఉన్న సిలబస్ పై కుస్తీ పట్టి డిస్టిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) లో మంచి మార్కులతో ఉత్తీర?తలై ర్యాంకులు సాధించి ఉద్యోగాలుపొందారు.ఉపాధ్యాయులు వివిధ డిపార్ట్మెంట్ పరీక్షలలో ఉత్తీర?తలు సాధిస్తే గతంలో ప్రమోషన్ పొందారు.కానీ దానికి విరుద్ధంగా వారు ఇప్పుడు టెట్ పాస్ కావాలంటే చాలా కఠినమైన ప్రశ్నలు పరీక్షలో ఇస్తూ రెండేళ్లలోపు ఉత్తీర?త సాధించకుంటే ఉపాధ్యాయ ఉద్యోగం నుంచి తీసేస్తామని అనడం సరైన పద్ధతి కాదని,జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు వారికి సంబంధంలేని గణితానికి సంబంధించిన 60 మార్కులకు సమాధానాలు రాయడం అదేవిధంగా సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు తెలుగు పాఠాలకు సంబంధించిన 60 మార్కులకు సమాధానాలు రాయడం ఏంటో విడ్డూరంగా ఉంది కనుక తక్షణమే సుప్రీంకోర్టు పున:పరిశీలించి గతంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను మినహాయింపు ఇస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా వచ్చే అభ్యర్థులకు టెట్ మరియు డీఎస్సీలో వచ్చే మార్కులతో మెరిట్లో ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నారు కాబట్టి అదేవిధంగా దీనిని కొనసాగించాలని కోరుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 వ సంవత్సరంలో టెట్ ఉత్తీర?త పరీక్షను ప్రారంభించి తెలంగాణ రాష్ట్రంలో గతంలో నిర్వహించిన పరీక్షల యొక్క ఉత్తీర?త శాతం కూడా గణనీయంగా తగ్గుతూ వస్తుంది కనుక భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు కఠినమైన పరీక్షలు పెట్టడం సమంజసం కాదని కనుక ఇటీవల ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును మరొకసారిపున:సమీక్షించుకోని మినహాయింపు ఇవ్వాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమములో పాల్గొన్న మంత్రి సీతక్క





**- పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇంటి కలను సాకారం చేస్తాం**

**- విడుతల వారీగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**

**- మదనపల్లి గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు )ములుగు మండలం మదనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ క్రమములో పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఆడబిడ్డలు, పేద కుటుంబాల భవిష్యత్తు కోసం ఈ పథకం ప్రారంభించాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాంఅని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు నమ్మకాన్ని ఉంచాలని సూచించారు ఇప్పటికే 6 వేల ఇళ్లను మంజూరు చేశామని ఇంకా రాబోయే రోజుల్లో విడుతల వారీగా పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కదిలొచ్చిన పోలేరమ్మ

పుట్టిల్లయిన కుమ్మరి ఇంట బుధవారం రాత్రి రూపుదిద్దుకున్న పోలేరమ్మ ఊరేగింపుగా కదిలొచ్చారు. జాతర సందరరేగా గురువారం భక్తులకు దర్శనం ఇవ్వడానికి ఆలయం వద్ద కొలువుదీరనున్నారు. వెంకటగిరి జాతరలో భాగంగా బుధవారం పోలేరమ్మ పుట్టినింట అమ్మవారి పీఠానికి దేవదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు పీఠంపై అమ్మవారి ప్రతిమను (కళ్లు, దిష్టి చుక్క లేకుండా) తయారు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పుట్టినింట కొలువుదీరిన అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో వేగంగా కదలాలంటూ పోలీసులు నెట్టగా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అర్ధరాత్రి 12గంటలకు సప్పరంపై అమ్మవారిని అధిషి'ంపచేసి అత్తవారిల్లుగా భావించే జీనిగలవారి వీధిలోని చాకలింటకు తీసుకొచ్చారు. ఇక్కడ ఆచార సంప్రదాయాలతో అమ్మవారికి కళ్లు, దిష్టి చుక్క ఏర్పాటు చేసి పూర్తి అలంకారం చేశారు. అక్కడ్నుంచి దివిటీల వెలుగుల్లో ఆసాదుల తప్పెట్లు, యువత చిందులు, కేరింతల నడుమ అమ్మవారి ఊరేగింపు మొదలైంది. ప్రతి ఇంటి ముంగిట అమ్మవారికి కోళ్లు, మేకలను బలిచ్చారు. దీంతో పట్టణంలోని రోడ్లు ఎర్రగా మారాయి. అలా.. ఊరేగింపుగా అమ్మవారం గురువారం తెల్లవారుజామునకు ఆలయం వద్ద వేప మండలతో వేసిన మండపంలో కొలువుదీరనున్నారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఈ సందరరేగా భక్తులు వేయి కళ్ల దుత్తలతో అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు. ఆ తర్వాత ట్రాక్టర్పై అమ్మవారిని ఊరేగింపుగా విరూప మండపానికి తీసుకెళ్లి ప్రతిమను ముక్కలు ముక్కలుగా చేయడంతో వెంకటగిరి జాతర ముగియనుంది.

**జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు** జాతర సందరరేగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. అమ్మవారి పుట్టింటి వద్ద.. జీనిగలవారి వీధిలోని అత్త వారింటి.. అమ్మవారి దేవస్థానం వద్ద పోలేమరమ్మను భక్తులు దర్శించుకొనేందుకు వీలుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష? పర్యవేక్షించారు. ఇక, బందోబస్తు ఏర్పాట్లను బుధవారం ఎస్పీ హర్షవర్ధనరాజు పరిశీలించారు. 8 మంది డీఎస్పీలు, 60 మంది సీఐలు, 110మంది ఎస్ఐలతో పాటు కానిస్టేబుల్, ప్రత్యేక దళాలు.. మొత్తంగా వెయ్యి మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, పోలీసు సిబ్బందికి వెంకటగిరి సీఐ రమణ విధులను అప్పగించారు.

పల్లె వెలుగు

గురువారం 11-09 -2025

# ఎన్ హెచ్ ఆర్ సి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం





**- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య**

**- రాష్ట్ర కమిటీ సభ్యులుగా దుండ్ర కుమార్ యాదవ్,**

**- భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా తాటికంటి రవికుమార్ నియామకం**

భూపాలపల్లి టౌన్, సెప్టెంబర్ 10( పల్లె వెలుగ )
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని అవినీతి రహిత సమాజం కోసం క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్యవస్థలను రద్దు చేయాలని కామన్ విద్యా విధానం రూపొందించి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ అమలు చేసి న్యాయం చేయాలని ఆయన సూచించారు. దేశ సంపదను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిర్వహించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యతను జాతీయ మానవ హక్కుల కమిటీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ వ్యక్తులు శక్తులుగా తమ వ్యక్తిత్వాన్ని నాయకత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురికి నియామకాలు అందించారు.

**రాష్ట్ర కమిటీ సభ్యులుగా: దుండ్ర కుమార్ యాదవ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ**

అధ్యక్షులుగా: తాటికంటి రవికుమార్,ఉపాధ్యక్షులుగా: సంగెం రాజేందర్, నాంపల్లి వీరేశం,ప్రధాన కార్యదర్శిగా: వేల్పుల మహేందర్,సంయుక్త కార్యదర్శిగా: మేరుగు సురేష్ గౌడ్,చల్వాక నరేష్, ప్రచార కార్యదర్శిగా: బూర ముక్తేశ్వర్, అధికార ప్రతినిధిగా: జోగుల సంపత్,భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులుగా: ఇప్పకాయల రాధాక ృష?, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుగా: బొల్లెపల్లి రాజ్ కుమార్,

**గణపురం మండల అధ్యక్షులుగా: జగన్** తదితరులను నియమించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో బాధ్యతతో తమకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు క ృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది మంత్రి రాకేష్, స్టేట్ సోషల్ మీడియా టీం సభ్యులు అమ ృత అశోక్, టేకుమట్ల మండలం అధ్యక్షులు శాస్త్రాల కిరణ్, తెలంగాణ ఉద్యమకాల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పట్ల జాలి చూపడమైన జోల పట్టడమైన జ్యోతక్కతోనే సాధ్యం





**- ములుగు జిల్లాలలో చనిపోయిన పారిశుధ్య కార్మికునికి విరాళాలు సేకరించి వారి కుటుంబానికి అందించాం.**

**- విరాళాల సేకరణ ద్వారా వచ్చిన 101116/- క్వింటన్నర బియ్యం మైదం మహేష్ కుటుంబానికి అందజేత.**

**- చనిపోయిన పారిశుద్ధ కార్మికుడు మైదం మహేష్ కుటుంబానికి అండగా ఉంటాం.**

**- మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తాం. బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( పల్లె వెలుగు

పారిశుద్ధ్య కార్మికునికి ఐదు నెలలుగా జీతాలు రాక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు.ఈరోజు ములుగు మండలంలోనిమాధవరావుపల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన విరాళాలను 101116/- రూపాయలతో పాటు క్వింటన్నర బియ్యం అందజేశారు.ఈ సందరరేగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ సఫాయి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి మైదం మహేష్ బలి అయ్యాడని దీనికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని కోరారు.

మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కారే కారణమని ఆమె విమర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు.మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియో స ృష్టికి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టారని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వం ఘోర వైఫల్యం

కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేపట్టి విరాళాలు సేకరించి, వారి కుటుంబానికి అందించామని ఆమె తెలిపారు.. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోరిక విజయరామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, గడ్డం భద్రయ్య, జన్నారపు శ్రీనివాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, ఇరుప విజయ, కొమురం సిద్దు, కోడపాక మహేందర్, ఆరెపల్లి కిషన్, ఎండి నాజర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. గ్రాండ్ సక్సెస్

**సుపరిపాలనకు ప్రజామోదం.. అంచనాలకు మించి పోటెత్తిన జనం**

**సభ ముగుస్తున్నా వస్తూనే ఉన్న వైనం**

**ఆద్యంతం కేరింతలు, చప్పట్లతో మద్దతు**

**రాష్టాభివ ృద్ధి, సంక్షేమంపైనే బాబు, పవన్, మాధవ్ ప్రసంగాలు**

**లోకేశ్, బాలక ృష్ణ లేని లోటు స్పష్టం**



టీడీపీ కూటమి పార్టీలు అనంతపురం జిల్లా కేంద్రంలో సమష్టిగా నిర్వహించిన 'సూపర్ సిక్స్–సూపర్ హిట్' విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను.. ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే అమలు చేసిన సందరాన్నీ పురస్కరించుకుని బుధవారం ఈ సభ జరిపారు. దీనికి అంచనాలకు మించి జనం పోటెత్తారు. సభ ప్రాంగణమే కాకుండా.. పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఎటుచూసినా టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు రెపరెపలాడాయి. వేడుకల నేపథ్యంలో అనంతపురం అంతర్గత రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. అందరూ నగర శివారులోని సభ వైపు ఉదయం 11 గంటలకే వెళ్లిపోయారు. ఈ సభకు 3.50 లక్షల మంది వస్తారని అంచనా వేసి, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. కానీ 50 ఎకరాల విస్తీర?ంలోని ప్రాంగణం కిక్కిరిసిపోవడంతో చాలామంది బయటే ఉండిపోవలసి వచ్చింది. సాయంత్రం సభ ముగిసే సమయంలో కూడా వేర్వేరు ప్రాంతాల నుంచి బస్సుల్లో జనం అక్కడకు చేరుకుంటూనే ఉన్నారు. పెద్దఎత్తున ప్రజలు తరలిరావడం తమ ప్రభుత్వ సుపరిపాలనకు అద్దం పట్టిందని.. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజామోదం లభించిందని కూటమి నాయకులు వ్యాఖ్యానించారు. భానుడి సెగలను సైతం లెక్కచేయకుండా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూర్చున్న చోటే ఉండిపోయారు. విజయోత్సవ సభను క్రమశిక్షణతో విజయవంతం చేయడం ప్రత్యేకత. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒకేసారి వేదికపైకి వచ్చారు. ఈ ముగ్గురి ప్రసంగాలు ఆసాంతం.. సంక్షేమం, రాష్ట్ర అభివ ృద్ధిపైనే సాగాయి. రాజకీయ విమర్శలు చేసినప్పటికీ.. అవి సహేతుకమైనవేనని ప్రజలు చర్చించుకున్నారు. జనం కేరింతలు, చప్పట్లు, జెండాల రెపరెపలతో వారి ప్రసంగాలకు మద్దతు తెలిపారు. ఈ సభకు యువగళం సారథి, విద్యా మంత్రి లోకేశ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక ృష? హాజరవుతారని అందరూ భావించారు. పెద్దఎత్తున వారి కటౌట్లు, ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు. స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే సభ ప్రారంభానికి కొన్ని గంటల ముందు లోకేశ్ రావడం లేదనే సమాచారం అందింది. ఇది టీడీపీ శ్రేణులు, నేతలను ఒకింత నిరాశకు గురిచేసింది. అనారోగ్యంతో బాలక ృష? కూడా సభకు రాలేదు. ఈ ఇద్దరు లేని లోటు స్పష్టంగా కనిపించింది. లోకేశ్ రాకపోవడానికి ప్రధాన కారణాన్ని సీఎం వేదిక పైనుంచే తెలియజేశారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్ల కారణంగా అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చే గురుతర బాధ్యతను లోకేశ్ నిర్వర్తిస్తున్నారని తెలిపారు. బాలక ృష? అనారోగ్యం కారణంగా రాలేదని చెప్పారు.

**ఏరోస్పేస్ హబ్‌గా అనంత: పల్లా** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లా హార్టికల్చర్ హబ్‌గా మారిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలో కియ మోటార్స్ రాకతో ఈ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గానూ అభివ ృద్ధి చెందిందన్నారు. అనంతపురం త్వరలో ఏరోస్పేస్ హబ్‌గా మారబోతోందని తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివ ృద్ధి, సంపద స ృష్టిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు.జగన్ ఐదేళ్లు ఫేక్‌ప్రచారంతో మూడు ప్రాం తాల మధ్య చిచ్చుపెట్టి కాలం గడిపారని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ, అమరావతిలో వరదలు, రాయలసీమలో రైతుల ఆత్మహత్యలంటూ అబద్ధపు ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. ప్రజల జీవనప్రమాణాలను పెంచుతూ.. లోకేశ్ యువగళం ఆలోచనలతో, పవన్ కల్యాణ్ నిస్వార్థ ఆలోచనతో, బీజేపీ సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.



# చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

మద్యం కుంభకోణం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టేసింది. మద్యం కుంభకోణం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టేసింది. తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కొద్ది రోజుల కిందట చెవిరెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై వాదప్రతివాదనలు ముగియడంతో న్యాయాధికారి పి.భాస్కరరావు బుధవారం తీర్పును వెలువరించారు.



# ఇటు వాన, అటు ఎండ

**రాయలసీమ, ఉత్తర కోస్తాలో వర్షాలు**

**దక్షిణ కోస్తాలో పలుచోట్ల భానుడు భగభగ**

**నేడు కోస్తాలో భారీ వర్షాలు**

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం పిడుగులతో వర్షాలు కురవగా, మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగింది. ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. మరోవైపు కరా?టక నుంచి తమిళనాడు మీదుగా గల్ ాఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. వీటి ప్రభావంతో బుధవారం కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. ఉదయం



నుంచి రాత్రి వరకు నంద్యాల జిల్లా ముత్యాలపాడులో 7.75, ఆళ్లగడ్డలో 6.72, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 6.1, ఎలమంచిలిలో 6, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్లలో 4.95, అనకాపల్లి జిల్లా చోడవరంలో 4.82 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దక్షిణ కోస్తాలో బాపట్ల నుంచి నెల్లూరు జిల్లా వరకూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. నెల్లూరు జిల్లా కావలిలో 39.8 డిగ్రీలు, నెల్లూరులో 39.5 డిగ్రీల గరిష' ఉషో?గ్రత నమోదైంది. నెల్లూరు లో సెప్టెంబరు నెలకు సంబంధించి ఇదే ఆల్‌టైమ్ రికార్డుగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గురువారం ఉత్తరకోస్తాలో ఎక్కువచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com